నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
16 ఏప్రిల్ 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల

## బీసీలను దారుణంగా
# మోసగించిన జగన్

బీసీల అభ్యున్నతికి డిక్లరేషన్

యాదవులను అణగదొక్కిన చరిత్రహీనుడు జగన్

నా బీస్సీలు, నా ఎస్సీలు, నాఎస్టీలు అంటూ సభల్లో మాయమాటలు

వైసీపీ నేతలకు బీసీ నాయకులంటే చిన్నచూపు

చిన్నగంజాం మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

పెద్దగంజాం ప్రజలకు మాట ఇచ్చిన ఎన్టీఆర్ వారధి నిర్మించి చూపా

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



చినగంజాం, మేజర్‌న్యూస్: బీసీలను సీఎం జగన్ మోహన్ రెడ్డి దారుణంగా మోసం చేశాడని, బీసీలంతా ఐక్యమై సమన్వయంతో జగన్‌కి బుద్ధి చెప్పాలని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం చిన్నగంజాం మండలం పెద్దగంజాం పరిధిలోని కొత్తపాలెంలో జయహో బీసీ సదస్సు బీసీ సెల్ మండల అధ్యక్షుడు వాటుపల్లి ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం అనేది పది మందికి ఉపయోగపడాలని మనల్ని అడ్డం పెట్టుకొని డబ్బులు సంపాదించేందుకు కాదన్నారు. రాష్ట్రంలో ప్రజలతో వ్యాపారం చేసే ప్రభుత్వ నడుస్తుందని దానిని సాగనంపాలన్నారు. మన ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. యాదవులను అణగదొక్కిన చరిత్రహీనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు

మిగతా 3లో

# బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

### జగన్ అధికారంతో బీసీలకు వేధింపులు
### తెదేపా హయాంలో 5 కోట్లతో పనిముట్లు అందజేత: దామచర్ల సత్య
### బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసి తెదేపా: ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: జగన్ హయాంలో దాదాపు 300 మందికిపైగా బీసీలను క్రూరంగా హత్య చేయడంతో పాటు బీసీలపై దాడులు దౌర్జన్యాల నుంచి రక్షణ కోసం తెలుగుదేశం పార్టీ ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తుందని కొండపి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని పాకల బీచ్ సమీపంలో ఏర్పాటు చేసిన జయహో బీసీ సదస్సులో సోమవారం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ ఫిదా రవిచంద్ర యాదవ్, ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాజ్యాధికారం అందించడంతోపాటు, వారి సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎంతోమంది బీసీలను వేధింపులకు గురి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధి కోసం జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయించి వారి స్వయం ఉపాధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు 5000 కోట్లతో పనిముట్లు అందించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్యా పిలుపునిచ్చారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీలను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. ఒంగోలు పార్లమెంట్

మిగతా 3లో

# నమ్మి ఇచ్చిన అధికారం ప్రజలకే శాపమైంది: గొట్టిపాటి రవికుమార్





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారం ప్రజలకే శాపం అయ్యిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన ఆయన ముందుగా పోలేరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి పర్యటిస్తూ ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల ఎంపీగా పోటీ చేస్తున్న కృష్ణప్రసాద్‌ను, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెళ్లిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ దృష్టికి స్థానికులు పలు సమస్యలు తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సక్రమంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం లేదని, నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రాగానే

మిగతా 3లో

# ఓటమి భయంతో దాడులకు తెగబడ్డ వైసిపి గ్యాంగ్

### వైకాపా ఇంటికి పోవటం ఖాయం - జగన్ చెప్పే అబద్ధపు మాటలే కారణం
### ప్రజలు వైసిపిని నమ్మే పరిస్థితిలో లేరు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు, ఎన్నికలు సజావుగా జరగకుండా ఓటర్లను భయభ్రాంతులను చేసేందుకు వైసిపి కుట్రలో భాగమే నిన్న జరిగిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై రాళ్ల దాడులు, గాజువాకలో చంద్రబాబు ప్రచారంలో రాళ్లతో దాడి హేయమైన చర్య అని ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తెనాలిలో పవన్ కళ్యాణ్‌పై రాళ్ల దాడికి యత్నించడం రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించటమే ఈ కుట్ర లక్ష్యం అన్నారు. కోడి కత్తి కథలాగా విజయవాడ దాడి రక్తి కట్టకపోవడంతో తెలుగుదేశం జనాదరణ చూసి ఓర్వలేక జగన్ బస్సుయాత్ర తుస్సుమనటంతో ఈ కుట్రలకు దిగారన్నారు. జగన్‌పై రాళ్ళతో దాడి చేస్తే పక్కన ఉన్న వాళ్లకు ఎవరికీ కూడా తగలకుండా జగన్మోహన్ రెడ్డికి మాత్రమే తలకు గాయం కావడం ప్రజల్లో అవహేళనకు గురయ్యారన్నారు. దీంతో ఉక్రోషం పట్టలేక ప్రతిపక్ష నేతలపై రాళ్ల దాడులు చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలను విఘాతం కలిగించేందుకు కుట్రలు పన్నుతోందన్నారు.

# దర్శి వైసిపిలో ముసలం





### వైకాపా కన్వీనర్ సుబ్బారెడ్డి టిడిపిలో చేరిక
### 200 కుటుంబాలు తెదేపా తీర్థం
### తెదేపాలో రోజురోజుకు పెరుగుతున్న జోష్

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై ఉన్నా నమ్మకంతో గాని, ప్రభుత్వం మీద ఉన్నా వ్యతిరేకత అయితేనేమి, గొట్టిపాటి కుటుంబం మీద ఉన్నా అభిమానం గాని మాగుంట కుటుంబంపై నమ్మకం టిడిపిలోకి ప్రతి రోజు వందలాది కుటుంబాలు చేరుతున్నారు. దర్శి వై.సి.పిలో ముసలం పట్టిందని పలువురు అంటున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్, ఒంగోలు

మిగతా 3లో

## సీఎం జగన్ పైన జరిగిన దాడి భద్రతా వైఫల్యమే: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడికి బాధ్యులైన డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్,విజయవాడ పోలీస్ కమిషనర్ ను సస్పెండ్ చెయ్యాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావుడిమాండ్ చేశారు.విజయవాడ లో సిద్ధం బస్ యాత్రలో సి ఎం జగన్ మీద జరిగిన రాయి దాడి శాంతి భద్రతలు వైఫల్యంకు నిదర్శనమని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కొన్ని వందల సార్లు ప్రతి పక్ష నాయకులు మీద దాడులు జరిగినా పోలీస్ అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని,రౌడీలు,గూండాలను ఉక్కుపాదంతో అణచి వేయడానికి చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రికే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు.కొన్ని వందల మంది పోలీసులు ఉన్నా సీఎం మీద దాడి కి ముందు కరెంట్ పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని,దాడి కుట్రను బట్టబయలు చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన దోషులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## నర్రాలశెట్టి ప్రకాశరావు తో జనసేన బి టీం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నరాలశెట్టి వారి పాలెం నందు బాపట్ల వైఎస్ఆర్సిపి నాయకుడు, మాజీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు ను మర్యాదపూర్వకంగా కలసి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి. ఈ ఆత్మీయ కలయికలో బాపట్ల జనసేన పార్టీ యువజన నాయకుడు కారుమూరి అంజనేష్, చిలకల సురేంద్ర, కత్తి నాగలక్ష్మి, శివ తదితర జనసేన బాపట్ల టీం సభ్యులు పాల్గొన్నారు.

## 524 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 524వ రోజు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.

## శ్రీ రామాలయంలో ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి కాలువ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ ఆలయంలో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించారు.ఉత్సవ విగ్రహాలను పిట్ల వీరనాగేశ్వరరావు - సుభాషిని దంపతులు సమకూర్చగా, వేల్పూరి సాయి కృష్ణ-ఉషశ్రీ దంపతులు స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు.వంగర చలమయ్యా సిద్ధాంతి పర్యవేక్షణలో పలువురు రుత్వికులు పూజా కార్యక్రమం జరిపించారు.

# ఓటర్లను చైతన్య పరుస్తున్న జిల్లా ఎన్నికల అధికారి





బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.చెరుకుపల్లి మండలం గుళ్లాపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను జిల్లా ఎన్ని కల అధికారి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభించారు. ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంపై సిబ్బందిని అభినందించారు. తదుపరి కావూరు గ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని రెండు పోలింగ్ కేం ద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. 18 సంవత్సరాలు దాటిన వారంతా ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన సూచించా ఓరు. ఓటు హక్కుపై అవగాహన పొందాలన్నారు. కలెక్టర్ వెంట చెరుకుపల్లి మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మ య్య, డిఎల్ పి ఓ, ఈఓపిఆర్‌డి, తదితరులు ఉన్నారు.

## ఓట్లు కోసమే గులకరాయి డ్రామా: పూషడుపు కుమార్ స్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుండి ఆదరణ రాకపోవడంతో గులకరాయ డ్రామా మొదలుపెట్టారు అని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్ర పురోగతిని సైతం బలి చేశారు, అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్ ను అంధకారం లోకి నెట్టారు. ఎన్నికల ప్రచారం కోసం చేపట్టిన బస్సు యాత్రలో జగన్మోహన్ రెడ్డి కు ప్రజా వ్యతిరేకత వ్యక్తం అవటంతో కొత్తగా గులకరాయి డ్రామా తెర లేపారు అని అన్నారు. వాళ్ల ఐప్యాడ్ సభ్యులతో రాళ్ల దాడి చేయించుకొని చంద్రబాబు చేయించారని వైసీపీ నాయకులు చెప్పటం హాస్యాస్పందంగా ఉందని ఆయన అన్నారు. దాడి జరిగిన కొద్ది నిమిషాలకే క్యాట్ బాల్ తో దుం డగులు దాడి చేశారని వైసీపీ నాయకులకి ఎలా తెలుసు? దాడి జరిగినప్పుడు చుట్టూ ఉంది వైసీపీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు ఉన్నాయి మరి నిందితున్ని ఎందుకు పట్టుకోలేదు? అది మీరు ఆడుతున్న డ్రామా కాబ ట్టి పట్టుకోలేదు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని డ్రామా లు ఆడిన రాష్ట్ర ప్రజలు ఉమ్మడి ప్రభుత్వానికి పట్టం కట్టటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కావున రేపల్లె నియోజకవర్గ ప్రజలు సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాదం వెంకటేశ్వరరావు, ఏనుగుల కోటేశ్వరరావు, వీరంకి వెంకట శివ, మరివాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమరవీరుల స్ఫూర్తిగా అగ్ని మాపక వారోత్సవాలు'



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద బాపట్ల జిల్లా జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాపట్ల అగ్నిమాపక ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది సేవలను కొనియాడారు. ముందుగా విధి నిర్వహణలో మరణించిన అగ్నిమాపక శాఖ సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం పట్టణ రైల్వే స్టేషన్ వద్ద కరపత్రాలు, బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించి ప్రజలకు కరపత్రాలను అందజేశారు. పట్టణ అగ్నిమాపక శాఖ అధికారి వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముంబైలో జరిగిన అగ్ని ప్రమాటదంలో వీధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవ త్సరం ఏడు రోజులపాటు వారోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. అందులో భాగంగా రెండవ రోజు పాత బస్టాండ్ వద్ద, ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంలో తమ శాఖ కృషి చేస్తుందన్నారు. ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలను కాపాడటమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. కే ఎ. మునీఫ్, కె, గోవర్ధన్ రావు, బి, శ్రీనివాసరావు, ఆ ర్, గోపికృష్ణ, జి. అనిల్ కుమార్, పి అర్జున్ రావు పాల్గొ న్నారు.

# టీడీపీ నుంచి వైసీపీ పార్టీ లోకి చేరికలు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై తెలుగుదేశం జనసేన పార్టీల నుంచి వైసీపీ పార్టీలోకి భారీగా చేరుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిజాంపట్నం మండలం చెక్క వారి పాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల తెలుగుదేశం పార్టీ సానుభూతి సభ్యులు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తుంగల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు. వీరికి ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు రేపల్లె వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరు జగన్మోహన్ రెడ్డి కులమత పార్టీలకతీతంగా అందిస్తున్నారని ఆయన చేసిన మేలుకు ప్రతి మేలుగా రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రజలు తెలుపుతున్నట్లు ఎం పి తెలిపారు.పార్టీ లో చేరిన వారిలో నిజాంపట్నం మండలం చెక్కవారిపాలెం గ్రామానికి చెందిన దండే శివయ్య, మిరియాల శ్రీమన్నారాయణ, తాడివాక చెన్నయ్య, చెక్క బాబురావు, మిర్యాల రమేష్, అడుసుమల్లి గంగాధర్ రావు, ఆ గ్రామానికి చెందిన 60 కుటుంబాల సానుభూతిపరులు వైయస్సార్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండలం మాజీ ఎం. పి.పి ప్రసాదం వాసుదేవరావు నగరం మండల పరిషత్ అధ్యక్షులు చింతల శ్రీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కవితల పోటీల విజేతలు

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జమీందారు పేట నందు సాహితి భారతి నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల పోటీల విజేతల పేర్లను సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ, కోశాధికారి ఆదం షఫీ పత్రిక లకు విడుదల చేశారు. వేమూరు నియోజకవర్గం కాకర్లమూడి కు చెందిన బొల్లి ముంత శ్రీనివాసరావు రచించిన తెలుసుకో ఈ నిజం కవితకు ప్రథమ బహుమతి లభించింది. గుంటూరుకు చెందిన ఫాతిమా ఫిరోజ్ ఖాన్ రచించిన రైతన్న అను కవితకు ద్వితీయ బహుమతి లభించింది. వేటపాలెం కు చెందిన పల్లప్రోలు రామ్ మనోహర్ లోహియా రచించిన మనిషి ఆలోచనలో మార్పురావాలి అను కవితకు తృతీయ బహుమతి లభించింది. ప్రత్యేక బహుమతులు పొందిన వారు కంకటపాలెం చెందిన అక్సి రచించిన జీవన తరంగం అను కవితకు, బాపట్ల కు చెందిన సంపంగి వారి జయ చంద్ర రెడ్డి రచించిన క్లాక్ టవర్ అను కవితకు, వేటపాలెం చెందిన అక్కల బాలాజీ రావు రచించిన ఉద్యోగాలు వేరేద్దామండి కవితలకు ప్రత్యేక బహుమతులు లభించాయి.విజేతలకు ఈనెల 30 జరిగే శ్రీశ్రీ జయంతి సభలో బహుమతు లు, సర్టిఫికెట్లు అందజేయబడతాయని సాహితీ భారతీ ఉపాధ్యక్షులు మద్రి మాలాద్రి రావు తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితునికి ఆర్థిక సాయం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మండలంలోని వరహాపురం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితుడు పులివర్తి గంగాధర్ కు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు యల్లమాటి రాజు ఆధ్వర్యంలో రూ 13 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన వేమూరు మురళీకృష్ణ రూ 5వేలు,యల్లమాటి రాజేంద్రప్రసాద్ రూ 5వేలు,య లవర్తి సాంబయ్య రూ 2వేలు, నువ్వా రమణ య్య 1000రూపాయలను కలిపి రూ 13 వేలు ఆర్థిక సహాయాన్ని బాదిత కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు.

## జువ్వలపాలెం పోలీస్ వారి ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ

కొల్లూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజల స్వచ్ఛందంగా ఓటు వినియో గించుకోవ డా నికి సూచనగా సోమవారం మండల పరిధిలోని జువ్వల పా లెం కొల్లూరు ఎస్సీ కాలనీ గ్రామాల్లో బిఎస్ఎఫ్, పోలీసు వారు ఫ్లాగ్ మార్చి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్ర మంలో కొల్లూరు ఎస్సై రవీందర్ రెడ్డి, కొల్లూరు పోలీస్ సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దోనేపూడి గ్రామ ంలో ఎస్ఐ రవీందర్ రెడ్డి వాహనాలు ఆ పి తనిఖీ నిర్వ హించారు.



# ఏలూరి వెంట కదలివస్తున్న వైసిపి శ్రేణులు

## కోలలపూడి, పూసపాడు, చిన్నగంజాం నుంచి చేరికలు – కందువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో వైఎస్‌ఆర్సిపి నుంచి ప్రతినిత్యం వందల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. రాజకీయాలకతీతంగా వేలాదిమంది ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంట కలిసి నడిచేందుకు ఆ పార్టీలోకి చేరుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వైసిపి ప్రధాన నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ లోకి రావాలని ఆహ్వానిస్తున్నారు. ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం వైసీపీని వీడాలని పిలుపునిచ్చారు.

**కోలలపూడి నుంచి...**

తాత అమరయ్య,గోరంట్ల వెంకటనారాయణ, గోరంట్ల నాగేశ్వరరావు, తాతా శివాజీ, తాతా వెంకటేశ్వరరావు, సూరగాని కొండయ్య, తాతా రాంబాబు,తాతా గంగయ్య, తాత శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, బుద్ధం శ్రీను, గుడిపల్లి శ్రీనివాసరావు, పరస పోతురాజు, గాలి ఏడుకొండలు, ఎడవల్లి సాంబశివరావు, తాతా వెంకటనారాయణ, తాతా కోటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఏమినేని తాతయ్య, గాలి సాంబయ్య చేరారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, కందిమళ్ళ కొండలరావు, తాటి నాగార్జున ఇతర నాయకులు ఉన్నారు.

**పూసపాడు నుండి..**

కంకట వెంకటరావు, కంకట వెంకట సుబ్బారావు, రాజుపాలెం నాగు, దేశ పోతురాజు, పోతినిశెట్టి శ్రీనివాసరావు, మంగిశెట్టి నాగ శీను (స్వాములు),వెంకట నాగేశ్వరరావు (దత్తు), కంకట కృష్ణారావు, కంచేటి రాఘవరావు, శివరాజు చెన్నయ్య, కంకట లక్ష్మీనారాయణ,కంకట మాధవరావు, నీలకంఠం నాగ శీను, కంకట నవీన్, దేశ రాములు, గుమ్మడి శ్రీను, దేసు శ్రీను, కంకట శ్రీనివాసరావు, వెంకట భాస్కరరావు, శివరాజు నాగ శీను, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొంతా వెంకట సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దుకూరి బ్రహ్మం,కంకట వెంకట రాంబాబు,గంటా బాబు, రమేష్ తదితరులు ఉన్నారు.

**చినగంజాం అంబేద్కర్ నగర్, మసీదుపేట, సోపిరాల...**

మార్పు సుకుమార్, గేరా ఆశా, సలగల గోపి, మేడికొండ వంశీ, దాసరి దీపక్, మేడికొండ గురవయ్య, షేక్ గౌస్ బాషా, షేక్ సుభాని, గంటా అనిల్ కుమార్, కోలా సురేష్ బాబు, షేక్ బషీర్, అచ్యుతుని పద్మప్రియ, నందం లీలావతి, అన్నం జయప్రద, షేక్ రబ్బాని, షేక్ మదర్సా, కాయల మురళి, షేక్ ఖలీల్, షేక్ సలీం, షేక్ కైఫ్ భాష, షేక్ మహబూబ్ సుభాని, షేక్ బాజీ, షేక్ కరిముల్లా భాషా, షేక్ షఫీ, పఠాన్ ఆయబ్ ఖాన్, క్షత్రి బాలాజీ సింగ్, షేక్ బాజీ, షేక్ రసూల్, షేక్ సైదా, షేక్ సత్తార్ వలి, షేక్ జాకీర్ హుస్సేన్, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ మౌలాలి, షేక్ ఇర్ఫాన్, షేక్ అబ్దుల్ అజీజ్, షేక్ మౌలాలి తదితరులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# దర్శి వైసిపిలో ముసలం

**మొదటి పేజీ తరువాయి** ఎంపి అభ్యర్థి మాగుంట తనయుడు రాఘవరెడ్డి సమక్షంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముండ్లమూరు మండల వైకాపా కన్వీనర్ బీజ్జం సుబ్బారెడ్డితో పాటు పసుపుగల్లు గ్రామానికి చెందిన 100 కుటుంబాలు టిడిపి లో చేరాయి. ముండ్లమూరుకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్, జిల్లా వై.ఎస్.ఆర్ సేవాదళ్ జిల్లా సెక్రటరీ గోపనబోయిన ఫిలిప్‌రాజు ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని వైకాపా జిల్లా ట్రేడ్ యూనియన్ సెక్రటరీ తాళ్ల ఇంద్రసేనారెడ్డితోపాటు 15 కుటుంబాలు టిడిపిలో చేరారు. నూజిల్లాపల్లికి చెందిన పుల్లంశెట్టి నరేష్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఊళ్ళగల్లు, లక్ష్మి నగర్‌కు చెందిన 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పులిపాడుకు లక్కిరెడ్డి గంగిరెడ్డి, వెంకటరెడ్డి, గోపనబోయిన అంటోని, అంకాల ఆధ్వర్యంలో 10 కుటుంబాలు టిడిపిలో చేరారు. ముండ్లమూరు మండలంలో సుమారు 200 కుటుంబాలు పైగా టిడిపిలో చేరారు. వారం క్రితం మాగుంట సమక్షంలో దొనకొండ మండల వైకాపా కన్వీనర్ కందుల నారపరెడ్డి, జడ్.పి.టి.సి మురికిపూడి సుధాకర్, వైస్ యంపిపిలు మిట్ట కోటిరెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పోలెపల్లి యంపిటిసి జాన్‌మార్క్ గంగాదేవా పల్లి, మల్లంపేట, చందవరం, లక్ష్మిపురం, రాగ ముక్కలపల్లె, వీరేపల్లి, పడమర వెంకటపురం గ్రామాలలో



టిడిపిలో చేరికలు భారీగా జరిగాయి. ముండ్లమూరు మండలంలో ముండ్లమూరు, పోలవరం, శంకరాపురం, తూర్పు కంభంపాడు, నాయుడుపాలెం గ్రామాలలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్, మాగుంట రాఘవ రెడ్డి, నూకసాని బాలాజీ సమక్షంలో టిడిపిలో చేరారు. ప్రతి రోజు నిత్యం చేరికలతో టిడిపి లో జోష్ మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, ముండ్లమూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ జడ్.పి.టి.సిలు పౌల్, నాగరాజు, శంకరాపురం, వేముల సర్పంచ్‌లు కూరపాటి నారాయణ స్వామి, గజ్జెల సుబ్బారెడ్డి, ముండ్లమూరు నాయుడు పాలెం మాజీ సర్పంచ్లు మేదరమెట్ల వెంకటరావు,బద్రి గోపాల్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యాసాధనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

## – పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: శాస్త్రయ విద్యాసాధన కోసం, సమసమాజ స్థాపన కోసం జరిగే పోరులో విద్యార్థులు భాగస్వామి కావాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యూ)రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతిని పురస్కరించుకొని ఒంగోలులోని పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1960 - 70 దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో చోటు చేసుకున్న పరిణామాలు, ఆనాడు మతం పేరుతో, కులం పేరుతో క్రిందిస్తాయి వర్గాలపై అనేక దాడులు జరుగుతుండేవన్నారు. వారిలో చైతన్యం నిలిపిన వ్యక్తి కామ్రేడ్ జార్జిరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీలో మహిళలు మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాడు. నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి, దాని ద్వారా విద్యార్థుల మెదడులోకి మూఢనమ్మకాలు, వాస్తు సిద్ధాంతాలను ఎక్కిస్తున్నారన్నారు. మొత్తం ప్రభుత్వ పరిశ్రమలని ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. ఆంధ్రాలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 77 తీసుకువచ్చి పేద పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఎత్తివేసారన్నారు. విద్యార్థులు సమస్యల కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్.యూ జిల్లా అధ్యక్షులు జల్లి వెంకటేష్, ఒంగోలు నగర అధ్యక్షులు వి. కోటి, నాయకులు సుమన్, రాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల అకౌంట్లో వేతనాలు వెయ్యాలి

## - యూనియన్ గౌరవాధ్యక్షులు టిఆర్ చౌదరి డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల అకౌంట్లో వేతనాలు వెయ్యాలని యూనియన్ గౌరవాధ్యక్షులు టిఆర్ చౌదరి డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ మీటర్ రీడర్స్ కార్యాలయం నుండి నేరుగా విద్యుత్ భవనము చేరుకొని ఎస్సీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మీటర్స్‌కు కాంట్రాక్టర్లు పీసి రేటు సక్రమంగా చెల్లించకపోవడం, నెలరోజుల పనిని కేవలం ఆరు రోజుల్లో చేయాలని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎండీల ఒప్పందం ప్రకారం 12 రోజులు బిల్లింగ్ పని దినాలు ఉండేటట్లుగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈపీడి సి యల్ సీఎండి వారు ఎస్రో అకౌంట్ ఓపెన్ చేయమన్న మెమో ఇచ్చారు. కానీ సిపిడిసిఎల్ సిఎండి ఇప్పటివరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు, నెలల తరబడి వేతనాల బకాయి ఉండటం వల్ల తమ పిల్లల్ని కూడా చదివించుకునే పరిస్థితుల్లో మీటర్ రీడర్లు లేరన్నారు. ప్రతినెలా వేతనాలు అందేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని చెప్పేసి కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, ఏఐటియుసీ మీటర్ రీడర్స్ జిల్లా అధ్యక్షులు కె. రత్నారాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సిద్దయ్య, జిల్లా కోశాధికారి ఎం. సాజిద్. జిల్లా ఉపాధ్యక్షుడు బి. నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె హుస్సేన్ భాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, టి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను దారుణంగా మోసగించిన జగన్



**మొదటి పేజీ తరువాయి** వలలు, పడవలు, ఇతర పరికరాలను 90% వరకు సబ్సిడీతో అందించామన్నారు. చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలి వాటి వేట హక్కులు మత్సకార సహకార సంఘాలకు అప్పగించామన్నారు. నా బీసీలు, నా ఎస్సీలు, నాఎస్టీలు అంటూ సీఎం జగన్ సభల్లో మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారన్నారు. బీసీలకు జగన్మోహన్ రెడ్డి చేసిందేమి లేదన్నారు. వైసీపీలో యాదవులకు కనీస గుర్తింపు లేదన్నారు. జగన్ మోసపు రెడ్డి రాష్ట్రంలో ఐదు సంవత్సరాల పాలన బీసీలను అణగదొక్కటం, అక్రమ కేసులు పెట్టడం, హత్యలు చేయటం దిశగా సాగిందని ఎద్దేవా చేశారు. బీసీల పట్ల జగన్ కపట ప్రేమ చూపిస్తున్నారనే విషయాన్ని బీసీలంతా గ్రహించాలన్నారు.

**అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా...**

చిన్నగంజాం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.పెద్దగంజాం చిరకాల స్వప్నం ఎన్టీఆర్ వారధిని నిర్మించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని మళ్లీ ఓటు అడిగానని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తానన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిషర్ మాన్ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన పథకాలు తప్ప ఇప్పటివరకు వైసిపి ప్రభుత్వం మత్స్యకారులకు ఎలాంటి పథకాలు అందించలేదన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత రూపురేఖలు మార్చే శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అద్భుతమైన ఇండస్ట్రీని రూపు కల్పన చేసి 5వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

# నమ్మి ఇచ్చిన అధికారం ప్రజలకే శాపమైంది



**మొదటి పేజీ తరువాయి** యుద్ధ ప్రాతిపదికన అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అంతేకాక టిట్కో గృహాలను పేదలకు పంపిణీ చేస్తానని, తాగునీటి సమస్యకు గతంలోనే 82 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించాలని కాకపోతే వైకాపా అసమర్ధ పాలన కారణంగా ఇప్పటికీ ఆ పథకం పూర్తిస్థాయిలో వాడుకలోగా రాలేకపోయిందనీ తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాన్ని పూర్తి చేసి ఇంటింటికి మంచినీరు అందిస్తానన్నారు. జగన్‌రెడ్డి పేద ప్రజలకు ఒక చేత్తో పది రూపాయలిచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాగేసుకుంటున్నాడని పెరిగిన నిత్యవసర ధరలు, ఓటిఎస్, చెత్త మీద పన్ను, ల్యాండ్ సాండ్, వైన్ మాఫయాకు అడ్డే లేకుండా పోయిందన్నారు. ఉదాహరణకు దగ్గరలోని గుండ్లకమ్మ, సింగరకొండ దుస్థితిని చూస్తే ప్రతి పౌరుడికి అర్థమవుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆదరణ పథకం ద్వారా అన్ని వృత్తులలో రాణించేందుకు, ఆదాయం పెంచుకునేందుకు బీసీలకు అండగా ఉంటే నేడు వైకాపా ప్రభుత్వంలో వడ్డెరలతో పాటు బీసీలకు తీరని ద్రోహం చేశారని అన్నారు. బీసీలకు చెందాల్సిన 75,760 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద 964 కోట్ల విలువైన పనిముట్లు 90 శాతం సబ్సిడీపై బీసీలకు అందించిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. మొట్టమొదటిసారిగా 2018లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 147 కోట్ల రూపాయలు కేటాయిస్తే వైసిపి ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పోరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజాపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

**మొదటి పేజీ తరువాయి** అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పదవులు కొత్త కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొండపి నియోజకవర్గం పరిశీలకులు అడకా స్వాములు, జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు బాలకోటయ్య, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చలివేంద్రాలు ఏర్పాటు



రేపల్లె మేజర్‌న్యూస్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్డీవో హేల షారోన్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వేసవిలో తాగునీరు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన జె.బి.ఎన్.పి వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి



కొల్లూరు, మేజర్‌న్యూస్: చిలుమూరు గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో ప్రత్యేక పూజలు చేసి, మేళాతాళలతో చిలుమూరు గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన జై భారత్ నేషనల్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దూరు భాగ్యరాజు. ఈ సందర్భంగా దూరు భాగ్యరాజు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గానికి సంబందించిన జై భారత్ నేషనల్ పార్టీ కార్యాలయం వేమూరులో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుల్ల కోటేశ్వరరావు, సాంబశివరావు, వేమూరు ఇస్మాయిల్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు అంతం పలికి చంద్రబాబు పాలన తీసుకురావాలి: నరేంద్ర



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైసిపి పాలనకు అంతం పలికి చంద్రబాబు పాలన తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని టిడిపి నాయకులు నాగుల నరేంద్ర అన్నారు. సోమవారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ గెలుపు కోసం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో రెండో రోజు సైకిల్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నాభిన్నమైన ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రేపల్లెలో అనగాని సత్యప్రసాద్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, రేపల్లె నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి. కుమార్ స్వామి, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గోపాల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, తెదేపా నాయకులు ఎం ఆర్ కే మూర్తి పిట్టు శ్రీనివాసరెడ్డి కందుల వెంకటేశ్వర రావు, దివి శ్రీనివాసరావు, కాటూరు నాగేశ్వరావు, మొహమాటం పృద్వి, కందుల చంద్రమౌళి, తుళ్లూరు నాగబాబు, నాగుల పున్నారావు, వీరంకి వెంకట శివ, పులి కొండలు, బట్టు సుధాకర్, తాతా సీతయ్య, కాటూరి ఏడుకొండలు, పటాన్ మున్నా, ఉయ్యూరు శివకృష్ణ, వంగర చక్రవర్తి, ఈ ఊరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తెలిపారు. సోమవారం పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో పిఓలకు, ఏపీఓ లకు విధులపై శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులకు నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నం ,చెరుకుపల్లి ,రేపల్లె మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరయ్యారు. వీరికి ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల నియమ నిబంధనవళి పుస్తకాన్ని అందజేశారు. ఎన్నికల సమయంలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు చేయవలసిన విధులను వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు ఎన్నికల నిబంధన లను పూర్తిగా తెలుసుకొని విధులు నిర్వహించాలని కోరారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డిఓ హేల షారోన్ నాలుగు మండలాల తాసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఎన్నికలు సజావుగా సాగడానికి పిఓలు, ఏపీవోలు కీలకం: జిల్లా ఎన్నికల అధికారి**

బాపట్ల,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత పిఓలపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. చీరాలలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి సోమవారం పరిశీలించారు. ఈవీఎం యంత్రాలు భద్రపరచడానికి సిద్ధం చేస్తున్న గదుల సౌకర్యంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లాకు రానున్న ఎన్నికల పరిశీలకులు ఉండడానికి చీరాలలోని ఐటిసి అతిథి గృహాన్ని పరిశీలించారు. చీరాల మహిళ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్నికల పిఓలు, ఏపీఓల శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి హాజరయ్యారు. ఎన్నికలు సజావుగా సాగడానికి పిఓలు, ఏపీవోలు బాధ్యత తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఎన్నికల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఎన్నికల విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్.ఓ.జి.సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ నినాదాలు చేయకుండా జై కోన అనడం సిగ్గుచేటు: డాక్టర్ చార్వాక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పెదనందిపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద బి.ఆర్ అంబేద్కర్ 25 అడుగుల విగ్రహం వద్ద అంబేద్కర్ 133వ జయంతిని దళిత ప్రజాసంఘాలు ఘనంగా నిర్వహించుకోవాలని ఒక గొప్పగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ నినాదాలు చేస్తున్న సమయంలో తెలుగు దేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నరేంద్ర వర్మ ఎంపీగా పోటీ చేస్తున్న తన్నేటి కృష్ణ ప్రసాదు విగ్రహ వద్దకు వచ్చారు తరువాత కొంతసేపటికి బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి బైక్ ర్యాలీతో డీజే పెట్టుకొని అటహాసంగా అక్కడ రావడం జరిగింది అక్కడున్నటువంటి అంబేద్కర్ అభిమానులను కోన రఘుపతి పార్టీకి చెందినటువంటి వాళ్ళు జై కోన జై కోనా రఘుపతి నినాదాలు చేస్తూ జనాన్ని తోసివేశారు. మేము ఆ విషయాన్ని ప్రస్తావించటం లేదు. అది రాజకీయం వాళ్ళ వ్యక్తిగతం కానీ అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి జై భీమ్ అనే నినాదానికి బదులుగా అతని మనువాద భావజాలంతో దళిత బహుజన యువ కులను రెచ్చగొట్టి వారి చేత జై కోన జగన్ అనే నినాదాలు చేయ ఓటం బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి దళిత బహు జనుడికి హృదయంలో ముల్లు గుచ్చుకు న్నట్టుగా ఉంది కానీ ఏ పాపం ఎరగమన్నట్టుగా వైసీపీ నాయకులు కోన రఘుపతి అతని అనుచరులు అంబేద్కర్ ప్రాంగణం చుట్టూరు రీలింగ్ లోపల కొంత సమయం బీభత్సాన్ని సృష్టించారు. ఈ సమావేశంలో మాల మహానాడు బాపట్ల జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్ ఉదయ్ కిరణ్, అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్, ఏఎన్పిఎస్ జిల్లా అధ్యక్షులు గొర్రె ముచ్చు వందనం, ఉన్నం విజయ్ కుమార్, దళిత మహిళ నాయకులు దాసరి లక్ష్మి, కుమ్మరి శామ్యూల్ పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి: మోదుగుల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా కృషి చేయాలని మాజీ ఎంపీ,బాపట్ల పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. భట్టిప్రోలు వైసీపీ నాయకుని ఇంటి వద్ద సోమవారం జరిగిన ఐదు మండలాల పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అశోక్ బాబు మృదుస్వభావిఅని,గొప్ప వ్యక్తిత్వం గలవాడని అన్నారు.కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటారని,నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిలు బాగున్నాయని ఖ చ్చితంగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరికూటి అమృతపాణి, ఎంపీపీ దావూరి వెంకటలలి తమ ల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ,గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి చన్నయ్య,5 మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి కి డ్రామాలు ఆడటం వెన్నతో పెట్టిన విద్య



రేపల్లె, మేజర్‌న్యూస్: గొడ్డలి వేటు కోడి కత్తి డ్రామాలు అయిపోయాయని ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) హెద్దేవా చేశారు సోమవారం పట్టణంలో 2,3,4,5,వార్డ్ లో తెలుగుదేశం జనసేన బిజెపి ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జి.ఎస్.మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడడంతో జగన్ రెడ్డి కొత్త డ్రామాలు తెరలేపి సానుభూతి పొందేందుకు సిద్ధపడటం ఆయన పైన ప్రజలకు లేని నమ్మకాన్ని కల్పించేందుకేనని ఆరోపించారు కోడి కత్తి డ్రామాలు అయిపోయాయని ఇప్పుడు గులకరాయి దాడి డ్రామాకు జగన్ తెరలేపారని హెద్దేవా చేశారు. జగన్ రెడ్డి ప్రజలకు చెప్పుకోవడానికి ఒక మంచి పని కూడా లేదని అనుభవ రాహిత్యం అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని సర్వనం సర్వనాశనం చేశారన్నారు. ఒక పరిశ్రమ తీసుకురాలేదు ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారని ఆరోపించారు. అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్ ను అగాధంలోకి నెట్టారని ఇప్పుడు జగన్ రెడ్డి చేపట్టి ఎన్నికల ప్రచారంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తం కావడంతో కొత్త డ్రామాకు సిద్ధ పడ్డారని ఆరోపించారు. నాలుగు రోజుల్లో సంచలనమైన సంఘటన జరుగుతుందని ఎన్నికల మూడ్ ను మార్చేస్తుందంటూ వైసీపీ నేత అవుత శ్రీధర్ రెడ్డి చెప్పిన నాలుగవ రోజే ఈ గులకరాయి సంఘటన జరగడం ఈ డ్రామాలో ఒక భాగం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్,తెలుగుదేశం జనసేన పట్టణ అధ్యక్షులు జి.పి.రామారావు, రాసంశెట్టి మహేష్,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణ పత్రికలతో గ్రామస్తులకు ఆహ్వానం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనుమల్లి పేట శ్రీ మహాలక్షమ్మ చెట్టు మందిరము వద్ద శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం నిమిత్తము గ్రామ ప్రజలందరూ పాల్గొనవలసిందిగా కోరుతూ మేళతాళాలతో ఆహ్వాన పత్రికలను యిచ్చి గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూన్న భక్తులు మేళతాళములతో బయలుదేరి పురవీథుల్లో అందరిని ఆహ్వానిస్తూ ఈ సందర్భంగా వారికి బహుమతులు కూడా అందజేయడం జరిగినది. తదుపరి జరగబోవు గ్రామ సమారాధనలో కూడా కుటుంబ సమేతంగా భక్తులు పాల్గొనా ల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాముల భక్త సమాజ మహిళలు అందరూ పాల్గొన్నారు.

## మండలంలో 17మంది వాలంటీర్లు రాజీనామా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న 17మంది గ్రామ వాలంటీర్లు సోమ వారం తమవిధులకు రాజీనామా చేసి పత్రాలను స్థానిక ఎంపిడిఓ జి.కృష్ణయ్యకు అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ తాము స్వచ్ఛందంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నా మని కొందరు కావాలని తమపై అసత్య ఆరోపణలు చేస్తూ నిందలు వేస్తున్నారని అందుకోసమే స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు తామంతా వైసీపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేస్తామని తిరిగి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తా మని వాలంటీర్లు తెలిపారు.

## టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆనంద్ బాబు కోసం ప్రచారం



కొల్లూరు, మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన కొల్లూరులోని సోమవారం సాయంత్రం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి పోలేట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు గెలుపు కోసం ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ముద్రించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆనంద్ బాబుని గెలిపించాలంటూప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుమైనేని మురళీకృష్ణ , కొల్లూరు బాల సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర రామ్మోహన్ బాబు, గుమ్మడి శివ, యలవర్తి కోటేశ్వరరావు , వేములపల్లి మోహన్ కృష్ణ, కాసరనేని మోహన్ , నారాయణ, సమ్మెట దుర్గాప్రసాద్ , నాగల కృష్ణారావు, రాంబాబు, పమిడిముక్కల శిరీష, కొత్తపల్లి మధు, మున్నంగి విజయ్, ఎడ్ల శ్రీను, గొరిగిపూడి ప్రసాద్ ,కుటుంబరావు, సొంటి సత్యనారాయణ, వెంకటేష్ మేరకనపల్లి ప్రభాకర్ రావు, కొమ్ముతులమాను,తెలుగుదేశం జనసేన పార్టీలనాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 7 వరోజు వసంత నవరాత్రుల పూజలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించు ఒకుని మండల కేంద్రమైన భట్టిప్రోలు నున్న శుక్రవారోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు శ్రీరామ మరియు శ్రీ లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం,వసంత నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన నిర్వాహకురాలు బుర్లె అరుణ కుమారి తెలిపారు.ఏడవ రోజైన సోమవారం మద్ది రాధిక గృహములో పూజా కార్యక్రమం నిర్వహించారు.రామాయణం ఎందుకు చదవాలి అంటే మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం.అమ్మానాన్నల అను రాగము,పుత్రుల అభిమానము,అన్నదమ్ముల అనుబంధం,భార్యాభర్తల సంబంధము,గురుభక్తి, స్నేహఫలం, ధర్మబలం. వినయముతో వొ దగడం,వివేకంతో ఎదగటం, అనేకానేక విషయాలకు నాంది రామా యణం.రామాయణం చదవటం అంటే జీవితాన్ని చదవటమేనని ఆమె పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో తూనుగుంట్ల కన్యాకుమారి, యెండూరి సూర్యప్రభ,దర్శిశశికళ,కాళంగి హేమలత,మద్ది రాధిక,చుం డూరు కళ్యాణి,మద్దుల పద్మజ, మద్ది జయశ్రీ అనేకమంది మహిళా భక్తులచే కార్యక్రమం జరిగినదని అరుణ కుమారి తెలియజేశారు.

## వెంకట లక్ష్మమ్మ చిత్రపటానికి ఉగ్ర ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు గ్రామంలో గంటా సుబ్బారెడ్డి, కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఎండీ మాతృమూర్తి కీర్తిశేషులు గంటా వెంకట లక్ష్మమ్మ దశదినకర్మలో కనిగిరి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వెంకట లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాక్షస పాలనకు చమర గీతం పలకాలి

- చంద్రబాబుతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- మీడియా సమావేశంలో కోటపాటి జనార్దన్ రావు



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనకు చమర గీతం పలకాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన రావు అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సోమవారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలోని వారి నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన రావు మాట్లాడుతూ తాను 1981 నుంచి రాజకీయంలోకి అడుగు పెట్టానని కానీ ఎన్నడూ లేని ప్రభుత్వ వ్యతిరేకత నేడు వైసీపీ పాలనలో చూడడం జరిగిందన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వింజమూరు శంఖారావం కార్యక్రమానికి వచ్చినప్పుడు తనను తో మాట్లాడటం జరిగిందన్నారు. తాను చేస్తున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయని టిడిపిలోనే కొనసాగాలని తనకు సూచించారన్నారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని రాబోయే రోజుల్లో నియోజకవర్గాలు పెంచడం జరుగుతుందని అందులో తనకు ఎమ్మెల్యే సీటు ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సారాధ్యంలో తాను సమర్థవంతంగా పార్టీ విజయం కోసం పని చయడమే తన నిర్ణయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో 160 సీట్లు టిడిపి కూటమి కైవాసం చేసుకోవడం ఖాయం అన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టించేందుకు కేంద్ర సహకారం అవసరం కాబట్టే కేంద్రంతో కలవడం జరిగిందన్నారు. కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, మార్నేని రామకృష్ణ, ఆవుల నాగేశ్వర రావు,యిర్రి కోటిరెడ్డి,కోట చిన్న వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), పువ్వాడి రామారావు, దారపనేని సుబ్బారావు, కోటపాటి నరసింహారావు, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల మత పార్టీలకతీతంగా సంక్షేమం అందించాం: మోపిదేవి రాజీవ్

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి కులమత పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని రేపల్లె వైయస్సార్ పార్టీ యువ నాయకులు మోపిదేవి రాజీవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పడమూడవ వార్డులో రేపల్లె వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ ల విజయాని కాంక్షిస్తూ వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థులు గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను నట్టేట ముంచారని కానీ



జగనన్న ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించా మని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గం సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జీవనం సాగిస్తున్నారని ప్రతిపక్షాలు మాత్రం జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కనపడక లేని పోనీ ఆరోపణ లు చేసి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని ఈ సంగతి ప్రతిపక్షాలు గమనిస్తే చాలు అని రాజీవ్ సూచించారు. యువ నాయకులు డాక్టర్ ఈవూరు సృజన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా స్థిరపడితే వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతాయని దానికి అనుకూలంగానే ఆర్థిక భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ చెన్ను లక్ష్మణరావు(ఎల్.జి) వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు మండల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అన్నారు. టీడీపీ అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో ప్రజా సంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని సిఎస్ పురం పంచాయతీ పరిధిలోని డిటిపల్లె, ముండ్లపాడు గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలైన చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికివందనం కింద రూ.15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి రూ.20వేలు, ప్రతిమహిళకు నెలకు రూ.1500లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగభృతి లేదా ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్ప డటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివా సులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డిని ఆశీర్వదించి భారీమెజారిటీతో గెలిపిం చాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ అరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని ప్రజాసం క్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(వెంకీ), మండల తెలుగురైతు అధ్యక్షుడు తులాబందుల గురవయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాలకొండయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ శ్రీరాంపద్మావతి నాయకులు జె.లక్ష్మీదేవి, షేక్ అబ్దుల్లా, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), దాసరి మల్లికార్జున, షేక్ రజ్జాబ్ బాషా బ్రదర్స్, పోకల మాల్యాద్రి, బత్తుల వెంకటాద్రి, యన్.శివరామిరెడ్డి, యన్. మాలకొండారెడ్డి, జి.కోటిరెడ్డి, బండారు వెంకట రామయ్య, కె.వెంకటకొండయ్య, సూరి, సుబ్బారాయుడు, శ్రీను టిడిపి బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్నే సీఎంని చేసుకుందాం: ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో సోమవారం యంపిపి ఓసురారెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, భారీ ఎత్తున పాల్గొని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, నాగార్జున రెడ్డికి అన్నా వెంకట రాంబాబుకు పూలు, గజమాల శాలువాలతో ఘన స్వాగతం పలికారు. వైఎస్ఆర్సిపి నాయకులు స్థానిక మెయిన్ రోడ్‌లోని మర్రిచెట్టు దగ్గర నుండి గాంధీ బజార్ నుండి చిన్న కంభం రోడ్‌లోని ఆయిల్ మిల్లు వరకు దాదాపు 3వేల మంది కార్యకర్తలు, నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మిల్లు ఆవరణలో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు వైయస్ఆర్సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజారెడ్డి రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి వారి ముగ్గురుతో వారి ఇంటి సభ్యుడిగా ఉన్నానని ఆ కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు సభ్యుడుగా నన్ను మీ ముందుకు పంపించారని నేను మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని గ్రామ సర్పంచ్ ఎలాగైతే అందుబాటులో ఉంటాడో నేను అలాగే సేవ చేసుకుంటానని నన్ను ఆదరించి గెలిపించాలని అలాగే గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, నాగార్జున రెడ్డి, విద్యావంతుడు, పరిపాలన దక్షుడు, నూటికి నూరు శాతం అవినీతి రహిత పాలన అందించడానికి మన ముందుకు వచ్చిన నాయకుడు అని తెలిపారు కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మారుమూర పల్లె ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని మీకు నిరంతరం అందుబాటులో ఉంటారని నా విజయంలో మరియు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయములో మీరందరూ భాగస్వాములు కావాలని సభాముఖంగా నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి బండ్లమూడి వెంకటరాజయ్య, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కొండ రఘునాథరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ టీవీఎస్ శర్మ, బొంతల లక్ష్మణ్ గుప్తా, బొల్ల బాలిరెడ్డి, పెరుమా ఈశ్వర్ రెడ్డి, బేస్తవారిపేట మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు... గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా

**- కోటపాటి జనార్దన్ రావు సన్మానించిన ఉగ్ర, పువ్వాడి**

**- కోటపాటి జనార్ధన్ రావుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆత్మీయ సన్మాన సభలో డాక్టర్ ఉగ్ర**





పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని ధైర్యంగా ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని అలాంటి వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన కోటపాటి జనార్ధన రావును టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సోమవారం సాయంత్రం టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. పూలమాలలు శాలువాలతో కోటపాటి జనార్దన్ రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ సేవా గుణం కలిగిన నేత కోటపాటి జనార్దన్ రావుకు రాష్ట్ర కమిటీలో టిడిపి రాష్ట్ర



కార్యదర్శిగా ఎంపికవ్వడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), మార్నేని రామకృష్ణ, పువ్వాడి జయమ్మ, కోటపాటి విశాలక్ష్మమ్మ, షేక్. గౌస్ బాషా, బైరెడ్డి జయరామిరెడ్డి, బొయిళ్ళ నారాయణరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, బొల్లా నరసింహారావు,యిర్రి కోటిరెడ్డి, గుంటుపల్లి దశరథ రాములు, మోరుబోయిన గంగరాజు యాదవ్, మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, పిష్ రంతుల్లా, గల్లా చెన్నయ్య, దయండే శివశంకర్, ఖాజా రంతుల్లా, పారా వెంకటేశ్వర్లు, రావి నాగార్జునా, దేవరపు మాల్యాద్రి, ఎలికా నాగశేషులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి వలసలు

**- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - గొట్టిపాటి రవికుమార్**

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని అంబడిపూడి, సూరేపల్లి గ్రామానికి చెందిన వైసిపి పార్టీ నాయకులు అద్దంకి నియోజకవర్గం



శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి సోమవారం చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మండలంలోని అంబడిపూడి గ్రామానికి చెందిన మద్దుమాల రాజమోహన్, మద్దుమల కోటేశ్వరరావు, వాసుబాబు, కుసుమకుమారి



(సర్పంచ్), మక్కెన పుల్లారావు, బండారు వెంకటేశ్వర్లు, కొరివి రాజీవ్ గాంధీ, నరేష్, జి.వసంతరావు, కోవూరి కోటేశ్వరరావు, వీరబ్రహ్మం, నేలటూరి జయరావు, మద్దుమాల వేణుబాబు, ఎర్రిబోయిన ప్రసాదు, బొమ్మినేని శ్రీనివాసరావు 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే సూరేపల్లి గ్రామానికి చెందిన గుర్రాల వనం, ఆంజనేయులు గుర్రాల అనిల్, 10 కుటుంబాలు వైసిపిని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి వలసల వరద

**- గొట్టిపాటి లక్ష్మీకి బ్రహ్మారథం పట్టిన తూర్పు గంగవరం ప్రజలు**

**- 200 కుటుంబాలు టీడిపిలో చేరిక**

**- గంగమ్మకి గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక పూజలు**

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లాల ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాట్ల నాగమణి వైసిపి నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సామాజిక కుటుంబాలు 50 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు. అలాగే తూర్పు గంగవరం పంచాయతీలోని సోమవరపాడు గ్రామంలో సానే ఆంజనేయులు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి జనసేన టిడిపిలోకి 50 కుటుంబాలు చేరారు. తూర్పు గంగవరం నాలుగో వార్డ్ తోట వరలక్ష్మి ఆధ్వర్యంలో 50



పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కైపు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బడే, దర్శి నియోజకవర్గం







కుటుంబాలు జనసేన పార్టీ పార్టీలోకి చేరారు. తూము రవి కుమార్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు అలాగే గంగవరం గ్రామంలోని పడమర బజార్లో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు కోటాల ప్రసాదు పార్లమెంట్ కార్యదర్శి సభ్యులు మనం రమేష్, శాగం కొండారెడ్డి వి.సుబ్బయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, సీనియర్ నాయకులు రాచకొండ వెంకటరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధ రావు, దర్శి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దిన్, హనుమారెడ్డి తెలుగు యువత వై.సుధాకర్ రెడ్డి, జాస్తి గిరిబాబు, వై.అంజిబాబు, చట్లా డానీ, సానే సురేష్, సాయి, నేరెళ్ళ కిశోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కే.రామ లక్ష్మయ్య, బెల్లం కొండవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, కాపు జెఎసి రాష్ట్రా కన్వినర్ కే.వెంకటేశ్వర్లు, దర్శి కాపు జేసి మహిళా అధ్యక్షురాలు సుజాత. అన్వర్, వీర నాగిరెడ్డి, యాతం శ్రీను, భద్దుల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, పేరి రెడ్డి, ఎన్.ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో బిఎన్ ఎన్నికల ప్రచారం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి



బి.ఎన్.విజయ్ కుమార్, నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త మండవ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ నాయకులు ఆంజనేయులు, నందిగం కోటయ్య, కావూరి రమేష్, కిరణ్, సంపిరియా, కొమ్మినేని రమేష్, చావా శేఖర్, శంకర్, ఝాన్సీ, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులను కలిసిన టిడిపి అభ్యర్థి కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి చీరాల నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి మద్దులూరు మాలకొండయ్య పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అదేవిధంగా స్థానిక స్థానిక వేటపాలెం వెంకటేశ్వర స్వామి దేవాలయం, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత, రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, చీరాల నియోజకవర్గ పరిశీలకులు ముప్పవరపు వీరయ్య చౌదరి, నాసిక వీరభద్రయ్య, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కారంపూడి పద్మిని, సిద్ధి హర్ష, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మి అధికారమిస్తే నట్టేట ముంచారు

**ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ విమర్శ**

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: 2019 సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పిన కల్లబొల్లి మాటలకు నమ్మి రాష్ట్ర ప్రజలను మోసపోయారని రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు సాధ్యమని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు మండలంలోని కొప్పరం గ్రామ శివారు నెహ్రూ నగర్ కాలనీలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం



మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబుమహిళ నాయకులు నాగు బో తు సుజాత కొనికి గోవిందమ్మ చేపూరి వాసు రెడ్డి ధూపాటి ఏసోబు కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు

# 'హెల్ప్ డెస్క్'ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన సూచనలు, సలహాలను ఇచ్చేందుకు జిల్లాలోని అన్నీ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సోమవారం నుండి 17వ తేది వరకు 3 రోజుల పాటు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం గిద్దలూరులోని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, నామినేషన్ ప్రక్రియకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల సౌకర్యార్థం, అవసరమైన సూచనలు, సలహాలను ఇచ్చేందుకు జిల్లాలోని అన్నీ అసెంబ్లీ నియోజవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈ రోజు నుండి 17వ తేదీ వరకు 3 రోజుల పాటు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వి నియోగం చేసుకొని నామినేషన్ పత్రాల సమర్పణలో ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ నుండి అవసరమైన సలహాలు, సూచనలు పొంద వచ్చన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు, జిల్లాల్లో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాఫీగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీల వారు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ప్రచార కార్యక్రమాలను నిర్వహించుకోవాల న్నారు. జిల్లా పోలీసు శాఖ తరపున కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై పిర్యాదులు చేయడానికి 9121102266 ఫోన్ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెంబర్‌కు వచ్చే పిర్యాధులను ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. ఈ సమావేశంలో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి, గిద్దలూరు నియోజక వర్గ పరిధిలోని తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 6.17లక్షల నగదు సీజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్ని కలు సమీపిస్తున్న నేపథ్యంలో గుంతకల్ రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి ఉత్తర్వులు మేరకు నెల్లూరు రైల్వే డిఎస్పి సి.విజయ్ భాస్కర్ రావు పర్యవేక్షణలో సోమవారం రాత్రి 3 గంటలకు ప్రాంతంలో ఒంగోలు రైల్వే సర్కిల్ ఎన్‌ఫోర్స్ మెంట్ టీము ఎన్.శ్రీకాంత్ బాబు, సీఐ, తన సిబ్బంది ఎం మురళి, ఎం.శ్రీనివాసులు, ఆధ్వర్యంలో ఒంగోలు రైల్వే స్టేషన్ వద్ద తనిఖీలు చేపట్టారు. రైలు నం.07576 మెమో రైలు నందు ఎక్కడానికి బాపట్లకు చెందిన కలువ రామకృష్ణ రూ.6,17,700లతో వేచి అను మానాస్పదమైన సంచితో ఉంది. దానిని తనిఖీ చేయగా అనుమానాస్పద పరిస్థితులలో రూ.6,17,700 నగదు తీసుకెళుతున్నట్లు గుర్తించారు. వారి వివరాలు అడగ్గా, వారు కలువ రామకృష్ణ బాపట్లలోని వింజమూరు వారి వీధిలో ఇతను నివాసిని తెలిపారు. రూ.6.17లక్షలు నగదుకు ఎటు వంటి ఆధారాలు లేనందువలన, వాటిని సీజ్ చేసినట్లు తెలియజేశారు.

# 50 మంది వైసీపీని వీడి టీడీపీలో చేరిక







ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం ఒంగోలు మండలం చింతాయిగారిపాలెం, పెద్ద దేవరం పాడు గ్రామాల నందు ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా చింతాయిగారిపాలెం గ్రామంలో వైసీపీవార్డ్ మెంబెర్ సింగూతు గౌతమ్, నాయుడు అశోక్, సింగూతు నాగేంద్ర, కొక్కిల గడ్డ రాఘవ, షేరు శ్రీను గార్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు.

వారితో పాటు వారి అనుచరులు, కుటుంబ సభ్యులు సుమారుగా 50 మంది వైసీపీ ని వీడి టీడీపీ లోకి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాబోవు ఎలక్షన్స్ ఈ రాష్ట్రానికి మరియు ఒంగోలు నియోజక వర్గానికి చాలా కీలకం, మీరందరు కష్టపడి పనిచేసి ఏక్కువ మెజారిటీ వచ్చేలా పనిచేయాలని నాయకులని మరియు కార్యకర్తల ని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలవరపు వెంకట రామయ్య, నల్లమోతు బాల గంగాధర్, ముప్పవరపు శ్రీను, చాపల సోమరాజు, సింగూతు ఏడుకొండలు, సింగూతు గోవిందు, వడ్లమూడి బాలాజీ, కిలారి కోటి,మండల మరియు గ్రామ కమిటీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## అవగాహన ర్యాలీలో తహశీల్దార్ శ్రీనివాసరావు




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఎన్నికల విధులను అసిస్టెంట్ పోలింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ అద్దేటి శ్రీనివాస రావు సూచించారు. ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాల న్నారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా విధులు నిర్వహించా లన్నారు. అనంతరం ఓటర్లకు అవగాహన కల్పిస్తూ స్వీట్ యాక్టివేషన్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంఈఓలు ఇవి రమణయ్య ,తిరుమల శెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: షార్ట్ సర్క్యూట్ కారణం గా పూరిల్లు దగ్ధమయింది. మట్టిగుంట గ్రామానికి చెందిన జెట్టి సురేష్‌కు చెందిన ఇంట్లో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఒంగోలు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో 20వేల నగదు, బంగారం ,బట్టలు ,నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని తహసిల్దార్ అద్దేటి శ్రీనివాసరావు పరిశీలించారు. బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

# జయహో బిసి సదస్సును జయప్రదం చేయండి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం కూటమి అభ్యర్థి డాక్టర్ గోటిపాటి లక్ష్మి, ఒంగోలు టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ ఆధ్వ ర్యంలో దర్శి పట్టణంలో జయహో బీసీ సదస్సు మంగళవారం జరగ నుంది. దర్శి నియోజవర్గ బీసీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సోదర సోదరీమణులు తరలి వచ్చి బీసీ సదస్సుని జయప్రదం బిసి నాయకులు కోరారు. చాత్తాద శ్రీవైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ లక్ష్మి నారాయణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య కోరారు.

# ఎరిక్షన్ బాబుని ఆశీర్వదించండి

## ఇంటింటి ప్రచారంలో డాక్టర్ గూడూరి చెల్సియా, అజిత్





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ బజార్, వెంకట సుబ్బయ్య నగర్-1, 2, ఇందిరానగర్ నందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా పాల్గొని ప్రచారం నిర్వహిం చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, తమ తండ్రి ఎరిక్షన్ బాబుని ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాస రెడ్డిని ఎంపీగా పోటీ చేస్తున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. వారు మాట్లా డుతూ గడిచిన 58 నెలల పాటు రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా లేకుండా పోతున్నారని ఎన్నో కష్టాలను చవి చూసి ఈ వైసీపీ పార్టీ అరాచక పాలనకు స్వస్తి చెప్పాలని మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్ణయం తెలిపేందుకు ఉరకల వేస్తున్నారని తెలిపారు. ఈ వైసీపీ పాలనకు ఛర్మ గీతం పాడాలని అందుకు ప్రజలు నడుము బిగించి వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కొరకు ఆలోచించే వ్యక్తి చంద్రబాబు నాయుడని అన్నారు. ప్రజలు ఈ సైకో పాలనకు స్వస్తి చెప్పి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ఓటు రూపం లో ఆయుధం వినియోగించాలని తెలిపారు. ఒక వర్డ్‌తో తలరాతలు మార్తాయని ఆనాటి నుండి ఈనాటి వరకు అతిరథ విశేషకులు చెబుతూనే ఉన్న ఆ వాస్తవాన్ని గుర్తించి ఓటును వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఇద్దరిని గెలిపించవలసిందిగా కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. బాబు సూపర్ - 6 పథకాలతో ప్రజలకు సంక్షేమ ఫలాలను టీడీపీ అందిస్తుందని, యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్దే టీడీపీ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రావికింది సుబ్బరత్నం, బట్టు సుధాకర్ రెడ్డి, అంబటి వీరారెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి మురళి, టిడిపి చంటి, జెడ్డా లక్ష్మయ్య, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, ఎస్‌కే బాషా, ఎస్కే ఇస్మాయిల్, ఎస్.కె.మౌలాలి, ఎస్‌కే మంజూర్, ఎస్‌కే రఫీ, పిచ్చయ్య, తంగిరాల చెన్నారెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, కటికల దానం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సెయింన్ ఆన్స్ కళాశాలలో స్ట్రాంగ్ రూమును కలెక్టర్ పరిశీలన



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సోమవారం సెయింట్ ఆన్స్ కళాశాలలో గల స్ట్రాంగ్ రూములను పరిశీలించారు .ఆయనతోపాటు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కూడా ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, తగు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ పునుగుపాటి జయమ్మ మృతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లి గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకుడు పునుగుపాటి రవికుమార్ తల్లి, మునసబు సత్యరామానాయుడు భార్య,మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు పునుగుపాటి జయమ్మ సోమవారం మృతి చెందినట్లు మంగళవారం ఉదయం అంత్యక్రియలు పెదగోగులపల్లి గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జయమ్మ మృతి పట్ల గ్రామస్థులు, పలువురు అభిమానులు సంతాపం తెలిపారు.

## అదుపు తప్పి బైక్ బోల్తా - వ్యక్తి మృతి





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి ట్యాంక్ నుండి నాగేళ్ళముడుపు వెళ్లే ప్రధానరహదారిలో అదుపుతప్పి బైక్ బోల్తా మార్కాపురం మండలం మిట్ట మీద పల్లికి చెందిన వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడు. పత్తెపురం గ్రామంలో పోలేరమ్మ జాతరకు వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వేముల సుధాకర్ బాబు సంఘటన స్థలానికి చేరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల పరి షత్ కార్యాలయ సమావేశహాలు లో సోమవారం మొదటగా డ్వాక్రా మహిళలకు మరియు సెర్ప్ సిబ్బందికి, యాని మెటర్లకు ఓటుహక్కు వినియోగం పై బాపట్ల జిల్లా డి ఆర్ డి ఏ పీ డీ,జిల్లా ఓటుహక్కు అవగాహనా నోడల్ ఆఫీసర్ వై పిచ్చిరెడ్డి ముఖ్య అతిథి గా హాజరై ఓటుహక్కు ఆవశ్యకతను గురించి మరియు నూతన ఓటు నమోదు గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రతి మండలానికి ఒక మోడల్ పోలింగ్ స్టేషన్ ను ఓటర్లకు ముందుగా అవగా హన కల్పించటానికి ఏర్పాటు చేయటం జరిగిందని,భట్టిప్రోలు మండలంలో పెదపులివర్రు గ్రామం నందలి గుత్తావారి పాలెంలోని జడ్పీ హెచ్ స్కూల్‌లో (మోడల్ పోలింగ్ స్టేషన్) ఏర్పా టు చేయటం జరిగిందన్నారు.అలాగే జిల్లా అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ పి వెంకట్రావు మాట్లాడుతూ ఓటుహక్కు వినియోగం లో మహిళలు మరియు వికలాం గులు, వృద్దులకు ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయన్నారు. తదనంతరం తహసీల్దారు కార్యాలయం ముందు అందరూ మానవహారంగా నిలబడి ఓటుహక్కు వినియోగం పై గౌరవ పీడీ అందరిచేత ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో స్థానిక ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,ఎం యస్ అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, కార్యదర్శి శ్రీదేవి,సీసీ లు రజనీ, హనోక్, సాంబయ్య, అకౌంటెంట్ శిరీష,స్వేప్ టీం గోపిరెడ్డి,స్వాతి,యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం తోనే బీసీల అభ్యున్నతి

- రానున్న కూటమి ప్రభుత్వంలో నే బీసీలకు సంక్షేమ పాలన
- బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం
- మాజీ మంత్రి ఆనందబాబు



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రానున్న తెలుగుదేశం,జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలో నే బీసీల అభ్యున్నతి జరుగుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు.మండల కేంద్రమైన అమృతలూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన జయహో బీసీ సదస్సుకు వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు అధ్యక్ష వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజలందరూ సరైన నిర్ణయం గైకొనాలని ఆయన పిలుపునిచ్చారు.నారా చంద్రబాబునాయుడు తోనే అప్పుల ఆంధ్రప్రదేశ్ కు స్వర్ణ యుగం సాధ్యమవు తుందన్నారు.తెలుగుదేశం పాలనలో బీసీలకు సంక్షేమపాలన అందించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించేందుకు మూడు పార్టీల కలయికతో ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించడం జరుగుతుందన్నారు.బీసీల అభ్యున్నతికి రానున్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మళ్లీ అడ్డదారులతో,అధికారం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారన్నారు.గత ఎన్నికలకు ముందు కోడి కత్తి డ్రామా,బాబాయి హత్య,తిరిగి ఈ ఎన్నికలకు గులకరాయి డ్రామా ఆ డుతున్నాడన్నారు. జగన్ పై రాళ్ల దాడి వైసిపి ప్రభుత్వ కుట్రలో భాగమేనన్నారు.ఈ సంఘటనతో కోడి కత్తి శీను లాంటి అమాయకులను మరి యందర్నో ఇబ్బంది పెట్టేందుకు జగన్ కుట్ర రాజకీయం చేస్తున్నాడన్నారు. జగన్ చేతగానితనం వల్ల,అవగాహన రాహిత్యం వల్ల, అహంకార భావంతో అన్ని వ్యవస్థలను భస్టు పట్టించారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు అందవలసిన అనేక సంక్షేమ పథకాలను ఎత్తివేసి ప్రజలకు పథకాలను దూరం చేశారన్నారు. పదిమందికి సహాయపడేలా, పదిమందికి ఉపయోగపడే పని చేసేందుకు రాజకీయం ఉండాలని,రాష్ట్ర ప్రజలను ఇబ్బందులు పెట్టేలాగా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు ఆదరణ పథకాల ద్వారా అన్ని వర్గాలకు పనిముట్లు అందించడం జరిగిందన్నారు.సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయన ప్రసాదరావు, అమృతలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలవర్తి బ్రహ్మానందం,చిలువోలులంక రామచంద్రరావు,వేల్పూరి రామస్వామి,ఓలేటి వసంతరావు, బొంత ఆంజనేయులు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# దాసళ్లపల్లిలో మన ఊరు-మన ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్ళపల్లి గ్రామంలో మన ఊరు మన ఊరు శంఖారావం సూపర్ సిక్స్ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మండలానికి చెందిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మన ఊరు అభివృద్ధి పదంలో నడిచేందుకు బాటలు వేసుకునేందుకు సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరు అభివృద్ధి కోసం భావితరాల కోసం యువత కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. మండల తెలుగుదేశం నాయకులు, కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, కూరాకు బాలనారాయణ, దాసల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గట్లా కృష్ణారెడ్డి, కుందూరు శ్రీరామ్ రెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, కుందూరు వెంకటేశ్వర రెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, గట్ల వెంకటేశ్వర్రెడ్డి, పగ్గాల మల్లికార్జున, షేక్ నాగూర్ మీరావాలి, దాసల్లపల్లి మాజీ సర్పంచ్ గూడూరి రాజారావు వైసీపీ పార్టీని వీడి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మీద అభిమానంతో తెలుగుదేశం పార్టీలో చేరటమైంది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామస్థాయి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అన్న కోటపాటిని సన్మానించిన తమ్ముడు



పామూరు, మేజర్‌న్యూస్: తన అన్న కోటపాటి జనార్దన్ రావుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన సడుగుడు సోదరుడు యారవ శ్రీనివాసులు గజమాలతో అన్నను ఘనంగా సన్మానించారు. మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన రావుకు టిడిపి రాష్ట్ర కమిటీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా సోమవారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలోని జనార్దన్ రావు నివాసం వద్ద తమ్ముడు యారవ శ్రీనివాసులు నేతృత్వంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి టిడిపి నేతలు తరలి వచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. తన అన్నకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన నేతలకు ఉదయం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ తన అన్న కోటపాటి జనార్ధన రావు చేస్తున్న కార్యక్రమాల పట్ల టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం తనకు ఎంత గానో సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సుదూర గ్రామాల నుంచి తన అన్న కోటపాటి జనార్దన్ రావుకు అభినందనలు తెలిపేందుకు వచ్చిన టిడిపి నేతలకు యారవ శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, ఉప్పుగండ్ల రమేష్, మార్నేని రామకృష్ణ, పువ్వాడి వెంకటేశ్వర్లు, (బెంగుళూరు), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, మల్లె మబోయిన బాల బ్రహ్మయ్య, కోటపాటి నరసింహారావు, కోట చిన్న వెంకటేశ్వర్లు, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, రేగలగడ్డ కోటేశ్వరరావు, ఆవుల నాగేశ్వరరావు, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, దారపనేని సుబ్బారావు, చావా సుబ్బారావు, పిడుగు శ్రీను, వాయునేని మాల్యాద్రి, ఆర్ఆర్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్పమ్మ కొలుపుల్లో దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో సోమవారం మానం రవికుమార్ కుటుంబ సభ్యులు సోమవారం నాగర్పమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానం నరసింహారావు, మానం మాల్యాద్రి, మానం మాధవ, చెనికల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, మాజీ ఉప సర్పంచ్ అద్దంకి బాలనాగయ్య, మల్లికార్జున, కోటయ్య, కొండయ్య, మానం మల్లికార్జునరావు, చెనికల పుల్లయ్య, చెనికల మాల కొండయ్య, మిరియం గురవయ్య, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, నాగర్పమ్మ భక్తులు భారీ సంఖ్యలో కొలుపుల్లో పాల్గొన్నారు.

## కోటపాటి జనార్ధన్‌ను సన్మానించిన దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. టిడిపి మండల యువ నాయకులు యారవ శ్రీనివాసులు, జిల్లా చీఫ్ సొసైటీ డైరెక్టర్ మోరుబోయిన గంగరాజు యాదవ్, డాక్టర్ నాయబ్ రసూల్, పిడుగు శీను, పోకా నాయుడు బాబు, వాయినేని రాఘవ, కారం శెట్టి వెంకటేశ్వర్లు, యర్రసింగు మాలకొండ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, తదితరులు కోటపాటి జనార్దన్ రావును సన్మానించి, అభినందనలు తెలిపారు.

## దేవావరం ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్ టీడీపీలో చేరిక



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని దేవావరం గ్రామపంచాయతీ పరిధిలోని 20మంది వైసీపీని వీడి దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి ఎమెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీభర్త డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దేవావరం గ్రామ టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, సానే ఆదినారాయణ, సంగటి వెంకటేశ్వర్లు, గణపతి ఆధ్వర్యంలో సంగటి వెంకటేశ్వర్లు, గనికల గురుమూర్తి, మాదాసు శ్రీను, మాదాసు శ్రీనివాసరావు, మాదాసు రమణయ్య, నానబాల రంగారావు, మాదాసు వెంకటరామయ్య, గనికల బాలగురుమూర్తి (ఆర్య ), పానెం పెద్దన్న, సంగటి ఖాసీ తదితరలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

## 5వ వార్డు ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే అశోక్ రెడ్డి లక్ష్యం అని వారి సతీమణి ముత్తుముల పుష్పలీల ప్రజలకు వివరించారు. సోమవారం ఉదయం పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వారు టిడిపి, జనసేన, బిజేపి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్ రెడ్డి కృషితో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గుండ్లమోటు నుండి పైపులైన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. గిద్దలూరు ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉంటారని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే వారి లక్ష్యం అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా తమకు మద్దతుగా నిలిచి మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డి కి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## తనిఖీలు ముమ్మరం చేయాలి

### - ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు
### - ప్రకాశం- నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్‌ను ఎస్పీ సుమిత్ సునీల్ ఆకస్మిక తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి నగదు, మద్యం, ప్రలోభపరిచే ఉచిత వస్తువులు మొదలగు వాటి అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గిద్దలూరు పీఎస్ పరిధిలో దిగువమెట్ట వద్ద ఏర్పాటు చేసిన ప్రకాశం- నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. తనిఖీలు చేసిన వాహనాల రిజిస్టర్ ను చెక్ చేసి చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తనిఖీ చేయవలసిన విధివిధానాలపై పలు సూచనలు జారీ చేశారు. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటకు అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, బహుమతులు మొదలగునవి రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని వదలకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీల్లో పట్టుబడిన నగదు, నగలు, మద్యం మొదలగునవి గురించి అధికారులకు తెలియపరిచి తదుపరి చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ జిల్లాలో మొత్తం18 చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్టల వద్ద సీసీ కెమెరా పర్యవేక్షణ ఉంటుందని, చెక్ పోస్టులు, కంట్రోల్ రూమ్ మధ్య పటిష్ట కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, జిల్లాలోకి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి మద్యం, డబ్బు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు, మద్యాన్ని రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలు చూపించాలని, ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, గిద్దలూరు సీఐలు డి.ప్రసాద్, సోమయ్య, సిబ్బంది ఉన్నారు.

## రెండవ రోజు ఎన్నికల ప్రచారంలో పగడాల రంగస్వామి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల రంగస్వామి నల్లగొండ బజార్ రాచర్ల గేటు తదితర ప్రాంతాలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఈ ప్రాంతం వృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలని, వికలాంగుల పింఛన్లు రూ.4వేలు నుండి రూ.6వేలు వరకు పెంచడం రైతుకు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు మూడు సిలిండర్లు రైతు సబ్సిడీ 50శాతం అమరావతి రాజధాని పూర్తి చేయడం ప్రత్యేక హొదా అనేకమైన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పూర్తవుతాయని కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని కోరారు.



## ఘనంగా ముత్యాల భారతినారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ముత్యాల భారతినారాయణ రెడ్డిని కలిసిన పలువురు అభిమానులు భగవంతునిదయ పెద్దల ఆశీస్సులు ప్రజల దీవెనలతో ఉన్నత పదవులు పొంది మరింతగా ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కొండయ్యకు మద్దతుగా హేమలత

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు తన పూర్తి మద్దతు ఇస్తున్నానని డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్థానిక లైఫ్ హాస్పటల్‌లో బుధవారం సజ్జా హేమలత, ఎంఎం కొండయ్య విలేకర్ల సమావేశం



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సజ్జా హేమలత మాట్లాడుతూ తమ చేనేతలకు టిక్కెట్లు రాలేదని ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగాలని అనుకున్నానని, పార్టీపై ఉన్న అభిమానం మేరకు అధిష్టానం నిర్ణయం మేరకు ఎంఎం కొండయ్యకు మద్దతు ఇస్తున్నానన్నారు. ఎంఎం కొండయ్య విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు అందరూ టిడిపిని ఆధరించి గెలిపించాలని ఎంఎం కొండయ్య తదితరులున్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

### - జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లాలోని పోలీస్ స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది పని తీరు, ఎన్నికల నియమావళి అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా సోమవారం గిద్దలూరు పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. గత ఎన్నికలలో నమోదైన కేసుల వివరాలు, వాటి ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను తరచూ సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు తీసుకోవాలని, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, గిద్దలూరు సీఐలు డి.ప్రసాద్, సోమయ్య ఉన్నారు.



## విద్యార్థులను అభినందించిన కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఫలితాలలో నియోజకవర్గస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు విద్యార్థులను సోమవారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి పలువురు



అభినందించారు. ఈసందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ కళాశాల స్థాపించిన రెండవ సంవత్సరంలోనే ప్లస్2 ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ స్థాయిలో విద్యార్థులు రాణించడం అభినందనీయమని అదేవిధంగా జిల్లా పరిషత్ ప్లస్2 కళాశాలకు అవసరమైన అన్నివసతులు కల్పించి విద్యార్థులకు ఉచితంగా వసతులు విద్యాసామగ్రి అందిస్తున్నట్లు అదేవిధంగా విద్యార్థులను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దినందుకు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషికి సిబ్బందికి అభినందనలు విద్యార్థులకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, ఇరగని చలపతిరావు, షేక్ బుజ్జి, మూరం కాశిరెడ్డి, కె.వెంకటాద్రి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ గిద్దలూరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు పి.అంజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్ పాల్గొని మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వంతో జతకట్టి తిరుగుతున్న అధికార వైసీపీ పార్టీ ప్రతిపక్ష టీడీపీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను జరగబోవు శాసనసభ ఎన్నికలలో ఓడించాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 2014లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగ వ్యవస్థ విపరీతంగా పెరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పిందని కార్పొరేట్ శక్తుల ఆస్తులు మూడు రెట్లు పెరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాలు ప్రత్యేక హొదా కల్పిస్తామని హామీ ఇచ్చిన బిజెపి ఇప్పటికీ అమలు చేయలేదని అన్నారు. ప్రజానీకాన్ని మత విద్వేషాలతో విభజన చేస్తున్న ఎన్డీఏ కూటమిలో టిడిపి, జనసేన పార్టీలు చేరడం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసినట్టే అని అన్నారు. జరగబోవు శాసనసభ ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు టీ.ఆవులయ్య, ఎస్కే అన్వర్, బి.నర్సింహులు, డి.థామస్, వై.సింగరయ్య, బి.శ్రీనివాసులు, రామకృష్ణ, చంద్రపాల్, డి.దానం తదితరులు పాల్గొన్నారు.




## కరణం వెంకటేష్ పట్ల లాయర్ల ఆత్మీయత

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు పట్ల లాయర్లు ఆత్మీయతను కురిపించారు. స్థానిక కోర్టు ప్రాంగణం లోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం న్యాయవాదులు ఏర్పాటు చేసినఆత్మీయ సమావేశానికి కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లాయర్లు కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప గుచ్చం అందజేసి, దుశ్శాలవా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీ చిమటా సాంబు, గౌరవ



రమేష్‌బాబు, కె ఉదయ భాస్కర్, బి హేమంత్‌కుమార్, బి జైయన్‌బాబు, ఎంవి చలపతిరావు, పి మల్లిఖార్జునబాబు, జయ సాయిబాబా, బి హరిబాబు, ఎం సురేష్ చౌదరి, ఆర్ వెంకటేశ్వరరెడ్డి, కె వాసుబాబు, సిహెచ్ సురేష్, బి జైసన్‌బాబు, ఎం అశోక్‌కుమార్, ఎ మణి నాగసైనా, ఎస్‌డి కరుణకుమారి, ఈశ్వర్ రెడ్డి, సతీష్‌రెడ్డి, ఎం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రచారం... నామినేషన్ దాఖలుకు ఆహ్వానం

## 4,5 వార్డులలో తెదేపా నేతల ఇంటింటి ప్రచారం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సంఘ పరిధిలోని 4,5 వార్డులలో తెదేపా నేతలు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదే సమయంలో ఈనెల 19వ తేదీన ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్ నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఆహ్వానం పలుకుతూ ప్రచారం నిర్వహించారు. ఐదవ వార్డ్ రాజీవ్ కాలనీలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో పేద ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెదేపాకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, గార్లపాటి శ్రీనివాసరావు, పొన్నలూరి కిరణ్ కుమార్, చిలుకూరి అనిల్, పార్వతి, రామిశెట్టి రవి, ధర్మవరపు నాగేశ్వరరావు, చుండూరి మురళి సుధాకర్, వెంకట్రావు, సుబ్బారావు, తదితరులున్నారు.





నాల్గవ వార్డులో కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి రావాల్సిందిగా బొట్టుపెట్టి ఆహ్వానించారు. కౌన్సిలర్ తో పాటు ధూళిపాళ్ల వెంకటరత్నం, కాకుమాను అంజలీదేవి, మాగులూరి లక్ష్మి, కట్టా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ఎన్నికల విధులపై శిక్షణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక హైస్కూల్లో సోమవారం పోలింగ్ అధికారులకు మండల స్థాయిలో ఎన్నికల విధులపై శిక్షణ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కే.గోపాలకృష్ణ ఈ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పిఓలు, ఏపీవోలు కాకుండా ఇతర పోలింగ్ అధికారులకు ఈ శిక్షను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. తదుపరి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయిస్తామని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ కే.మీరావాలి, ఎంఈఓ శ్రీహరి, డిప్యూటీ డీఈవో అనిత రోజు రాణి, ఈఓ డి.వెంక రెడ్డి, హెచ్ఎం పి.రామారావు ఉపాధ్యాయులు స్వప్న రాజు, శ్రీనివాసరావు, రామాచార్యులు, మాధవి లత ,ఇతర పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే జయంతి వారోత్సవాలల్లో భాగంగా సోమవారం స్థానిక జవహర్ హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరం జరిగినది. రక్తదాన శిబిరంలో భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్‌క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జె.వి.వి.జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టరు.బి.జవహర్ హాజరై మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. యువత రక్తదానం చేయటంలో ముందుండాలన్నారు. అంబేద్కర్, పూలే జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్‌క్లబ్‌ను ప్రశంసించారు. ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా చీమకుర్తిలో రక్తం అవసరం అయిన ప్రతి ఒక్కరికి ఏ సమయంలోనైనా రక్తదానం చెయ్యడానికి మరియు చేపించడానికి మేము మా వంతు ప్రయత్నం ఎప్పుడూ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ.జిల్లా మాజీ అధ్యక్షులు పూసపాటి వెంకట్రావు, రైతు సంఘం మండల కార్యదర్శి కె.చిన్నపురెడ్డి, ఎస్.ఎఫ్.ఐ.మండల కార్యదర్శి డి.వాసుబాబు మరియు బ్లడ్ బ్యాంకు స్టాఫ్ విజయ్, ఏసుబాబు మరియు క్లబ్ సభ్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.



# నామమాత్రంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి కేవలం కోరం సరిపడా ఎంపిటిసిలు కేవలం ఐదుగురు సర్పంచులు అతికొద్దిమంది అధికారులు హాజరవడం గమనార్హం. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు అధికారులు ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు శాఖాపరమైన ముఖ్యసమాచారం వివరించారు. ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ రమేష్ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య ఉన్న గ్రామాలకు సంబంధించి అవసరమైన గ్రామాలకు ట్యాంకర్లద్వారా పంపిణీ చేయడానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు అదేవిధంగా పందిళ్లపల్లి గ్రామంలో కరెంటు సమస్యతో ట్యాంకునకు కనెక్షన్ ఇవ్వలేదని త్వరలో సమస్యను పరిష్కరించి నీటిసరఫరా చేస్తామని తెలపగా ఎంపిపి వైస్ ఎంపిపి మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందున భూగర్భజలాలు తగ్గినట్లు ప్రజలకు నీటిసమస్య లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎఇకి సూచించారు. సమావేశానికి ముఖ్యమైన పంచాయితీరాజ్, రెవెన్యూ, ఎక్సైజ్,ఆర్టీసీ, ఆర్ అండ్ బి, అటవీశాఖ అధికారులు హాజరుకాకపోవడంతో పలువురు సర్పంచులు అసహనం వ్యక్తంచేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్యపై ప్రత్యేకదృష్టి పెట్టాలని అదేవిధంగా గ్రామాలలో ప్రజాసమస్యల పరిష్కారానికి శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ జి.కృష్ణయ్య, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణలో ఓపీవోల పాత్ర కీలకం

**- ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ విధులను నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పోలింగ్ అధికారులకు ఆదేశం**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గిద్దలూరు మండలానికి చెందిన ఓపివోలకు నిర్వహిస్తున్న పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ ఇస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అదర్ పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన చేసుకొని అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ విధులను నిర్వర్తించాలని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సుచించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మే 13వ తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడంలో భాగంగా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సెల్ఫీ దిగారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నాగాజ్యోతి, అధికారులు తదితరులు ఉన్నారు.



# కె.వి.పాలెంలో చలివేంద్రం ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంబేద్కర్, జ్యోతిరావ్‌పూలే జయంతి వారోత్సవాలల్లో భాగంగా చీమకుర్తి మండలంలోని కె.వి.పాలెంలో చలివేంద్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జాలా అంజయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్, పూలేకు మనం అర్పించే నివాళులన్నారు. మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణే అన్ని ప్రజాసంఘాలు, పార్టీల ధ్యేయంగా ఉండాలన్నారు. బొడ్డపాటి చెంచారావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల అధ్యక్షులు బెజవాడ శ్రీను అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోరంట్ల ప్రసాదు, వివిధ ప్రజాసంఘాల నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, పి.ఆంజనేయులు, పులి ఓబుల్‌రెడ్డి, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, టి.రామారావు, పి.రామారావు, ఎన్.క్రిష్టయ్య, డి.సుధాకర్, పి.శ్రీను, పి.రాంబాబు, కె.సుధాకర్, ఎం.శ్రీను, బి.హరిబాబు, ఎన్.చెంచారావు, బి.సుబ్బారావు, వై.సురేంద్ర, పి.అనుదీప్, ఆర్.వెంకట్రావు, నరశింహారావు, అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# నియంతృత్వ పాలనను సాగనంపుదాం

చీరాల, మేజర్ న్యూస్: దేశంలో నియంతృత్వ పాలన చేస్తున్న భారతీయ జనతా పార్టీని సాగనంపుదామని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రం మరియు దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్‌లు పిలుపునిచ్చారు. స్థానిక కొత్తపేటలోని ప్రైవేట్ అతిధి గృహంలో బుధవారం దళిత మహాసభ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్రెముచ్చు రాంబాబు, దిలీప్‌కుమార్, జనార్ధన్ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన

కొండపి, మేజర్‌న్యూస్: ప్రధానంగా వేసవి కాలంలో సంభవించే అగ్ని ప్రమాదాలపై కొండపి అగ్నిమాపక సిబ్బంది ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలో భాగంగా సోమవారం అగ్నిమాపకాధికారి సీహెచ్ వెంకట్రావు స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో సిబ్బందితో కలిసి ప్రయాణికులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతా వల్ల ప్రమాదవశాతు విద్యుత్, గ్యాస్ వంటి అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. పొర పాటున ప్రమాదం సంభవిస్తే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.



# ఎన్నికల సక్రమ నిర్వహణ మన బాధ్యత

కొమరోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల నియమ నిబంధనలను సక్రమంగా పాటించి సక్రమంగా ఎన్నికలు నిర్వహించే బాధ్యత మన అందరిదీ అని సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఒపిఓల శిక్షణ కార్యక్రమంలో శిక్షకులు తెలియజేశారు. ఎన్నికల రోజున ఒపివోలు నిర్వహించాల్సిన విధులు బాధ్యతలు గురించి తెలియజేస్తూ, అలాగే ఎలక్షన్ మేనేజ్మెంట్, ఎలక్షన్ ఓటింగ్ మిషన్, పోల్ మేనేజ్మెంట్, ఫార్మ్ మేనేజ్మెంట్, తదితరాంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే సందర్భంగా పోలింగ్ తేదీకి ముందు రోజు, పోలింగ్ కేంద్రానికి చేరిన తర్వాత పోలింగ్ రోజున చేయవలసిన పనులు, మాక్ పోల్ నిర్వర్తించే విధానం, పోలింగ్ ప్రారంభం జరిగే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అలాగే పోలింగ్ జరుగుతున్న సమయంలో అసాధారణమైన సమస్యలు తలెత్తినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు అంశాల వారీగా శిక్షణను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ బివి రత్నం, ఇఓ ఆర్‌డి ఆదాం షఫీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు టి.శ్రీనివాస్ రెడ్డి, అశ్విని కుమార్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, శేషు కుమార్, రహమత్, నిర్మల్ కుమార్, సౌమిత్రి, చంద్రమోహన్‌లు, ఓపిఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వార్డు సభ్యురాలు మార్నేని సుబ్బమ్మ రాజీనామా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలంలోని గాడిపర్తివారిపాలెం గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యురాలు మార్నేని సుబ్బమ్మ రాజీనామా పత్రాన్ని చీమకుర్తిలోని మండల పరిషత్ కార్యాలయంలోని ఇ.ఓ.ఆర్.డి.,కి అందజేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో టిడిపి తరుపున పంచాయతీ అభ్యర్థిగా పోటీ చేసిన నారిపెద్ది వెంకట్రావు తెలుగుదేశం పార్టీ పదవులకు 14వ తేది రాజీనామా చేయటం జరిగింది. దానికి మద్దతుగా సోమవారం గాడిపర్తివారిపాలెం 8వ వార్డు సభ్యురాలు మార్నేని సుబ్బమ్మ చేయడలచుకోవటంతో పాటు ఆరోగ్యం కూడా సహకరించకపోవటం మరియు గ్రామంలో జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.



# ముఖ్య నాయకులతో కరణం భేటి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి వాడరేవు ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. నాయకుల ఆహ్వానం మేరకు బుధవారం కరణం బలరాం వారి వారి నివాస గృహాలకు హాజరై వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా నాయకులు కరణం బలరాంను పూలమాలలతో దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశాది అంకాలరెడ్డి, ఎరిపిల్లి రమణ, దోకి బ్రహ్మనందరెడ్డి, అక్కల శ్రీనివాస్‌రెడ్డి, ఐఆర్‌జి వెంకటేశ్వర్లు, మచ్చా జ్యోతి, సువార్త, పిక్కి నారాయణరావు, చోడుపిల్లి తాతారావు, ఓసుపల్లి రాజాబాబు, ధోని రాము, చేపల గాలి, పిక్కి కాశీరావు, మారుబోయిన ప్రేమ్‌చంద్‌రెడ్డి, ధోని కనకరావు, పిక్కి సంతోష్, ధోని సంతోష్, ధోని పెద్దబ్బాయి, కావూరి నాగరాజు, కరే కన్నారావు, జల్లా కాశిరావు, చోడుపిల్లి చిన్న కొండయ్య, బుర్ల సాంబశివరావు, పృధ్వి ధనుంజయ్ తదితర గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు పగడాల రంగస్వామి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ఫారెస్ట్ ఆఫీస్ మీదుగా కుమ్మరమ కట్ట శాపల షాపుల మార్కెట్ నుండిగాంధీ విగ్రహం వరకు నుండి అమ్మవారిశాల మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి ఇటు గణేష్ నగర్ మీద కాంగ్రెస్ పార్టీ, సిపిఎం కార్యకర్తలు డోర్ టు డోర్ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ఇంటింటి దగ్గర అభ్యర్థిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినట్టయితే రైతులకు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు మూడు సిలిండర్ అయితేనే వికలాంగుల పింఛన్లు 4000 నుండి 6000 వరకు రైతులకు సబ్సిడీ 50శాతం అయితేనే మహిళలకు లక్ష రూపాయలు సంవత్సరానికి మహిళా స్కీం కింద వితంతువులకు 4000 నుంచి 6000 వరకు అనేకమైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలుగాని అమరావతి రాజధాని గాని పోలవరం ప్రాజెక్టు గానీ అనేకమైన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో వస్తే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకాలు, మార్కాపురం డివిజన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంగస్వామి చెపుతూ సిపిఎం ఆవులయ్య, సిపిఎం కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు ఓట్లు అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సింగంశెట్టి నాగరాజు, షేక్ జమాల్ సాహెబ్, మండల కాంగ్రెస్ నాయకులు పిక్కిలి నాగేశ్వరావు, తదితర మహిళలు, కార్యకర్తలు పాల్గొని ఓట్లు అడగడం జరిగింది.



# వైసీపీ నాయకుడు తానిగడాల వెంకటరామిరెడ్డి టిడిపిలో చేరిక

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మన ఊరు మన ఉగ్ర కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మన మండలానికి వెలుగోడు ప్రాజెక్టు నీరు అందాలంటే తెలుగుదేశం పార్టీ గెలవాలని రైతులు రాజులు కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయాలని అన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో రాచకపాలన సాగిందని డ్రెస్ ఇసుక మైనింగ్ మాఫియాతో రాష్ట్రం అతలాకుతలమైందని సైకో జగన్ను ఇంటికి పంపించాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి ఎమ్మెల్యేఅభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడుకి గిఫ్ట్‌గా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నర్సారెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు, కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, గాయం రామిరెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య,మోర శశికాంత్ రెడ్డి, తాతపూడి బుజ్జి, పగడాల శ్రీరాములురెడ్డి, పోతురాజు వీరబ్రహ్మం, సుమిత్ర తిరుపతిరెడ్డి, కూరాకు బాల నారాయణ, సుంకిశాల కృపయ్య, వేశపోగు ప్రతాప్, వేసి పోగు ప్రభాకర్, శ్యామల పుల్లారెడ్డి, కట్టా రాంబాబు, వేము వెంకయ్య, శ్రీనివాసులు ఆచారి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, తాని గుండాల వెంకటరామిరెడ్డి, షేక్ జిలాని, అంద్రా కనకారావు, సానికొమ్ము సుబ్బారెడ్డి, నూనె ఆదినారాయణ, సీతారాంపురం గ్రామం, ఎస్సీ కాలనీ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి టిడిపి

- చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి
- దర్శిలో జరిగిన అభివృద్ధి టిడిపి హయాంలోనే గొట్టిపాటి లక్ష్మి
- ప్రజలను ఇబ్బంది పెడుతున్న జగన్

దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి టిడిపినే అని, తెలంగాణలో ఉండే పటేల్, పట్వారి వ్యవస్థను, ఆంధ్రలో మునుసుబు, కరణల వ్యవస్థను రద్దు చేసి ప్రజలు వద్దకు పాలన చేసిన మహనీయులు స్వర్గీయ ఎన్టీయార్ అని అదే బాటలో చంద్రబాబు నడుస్తున్నారు అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నగర పంచాయతీ పరిధిలో ని 12 వ వార్డు లో గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఒక అవ్వను అవ్వా పెన్షన్ వస్తుందా లేదమ్మా, మనవరాలా అదేమిటమ్మా ఎందుకు రావడం లేదు కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందనిపెన్షన్ తీసేసారు. ముదనష్టపు జగన్ వచ్చాడు మా పెన్షన్లు పోయాయి అంటూ ఓ వృద్ధురాలు మన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వద్ద మొరపెట్టుకుంది. దర్శి పట్టణంలో ప్రచార కార్యక్రమంలో సోమవారం ఉదయం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురిని ఆమె ఆయా వార్డుల్లో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెన్షన్లు తొలగింపుపై పలువురు వృద్ధులు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన లక్ష్మి వచ్చేది మన ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వం మీ ఇంటికి రూ.4వేలు పెన్షన్ తీసుకొచ్చి ఇస్తామమ్మా ఈ మనవరాలును నమ్మమ్మ అంటూ పలువురికి భరోసాని ఇచ్చారు. ఇక కరెంటు కోత విద్యుత్ ఛార్జీల పెంపు డీజిల్ పెట్రోల్ పంపు తాగునీరు సాగునీటిపై ప్రజలు గొట్టిపాటి లక్ష్మికి వివరించగా మన ప్రభుత్వంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానని. మీ అందరి సమస్యలు పరిష్కరించేందుకు ఒక డాక్టర్‌గా నేను దర్శిలో ఉండి సేవలందిస్తానని డాక్టర్ లక్ష్మి ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 12వార్డ్ కౌన్సిలర్ నక్క చంద్ర రంగా, పట్టణ టిడిపి అధ్యక్షులు వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.





# ఇంటింటి మన కందుల ప్రచారం విగ్నేష్ రెడ్డి



పొదిలి, రూరల్ మేజర్ న్యూస్ : ఆరు వార్డ్ ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి సోమవారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో బుర్రా లక్ష్మి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మి ఉలవపాడు పంచాయతీలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో సోమవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి.విజయ సాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆమె అభ్యర్థించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని గురించి ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిల మస్తానమ్మ, జడ్పీటిసి అరుణ, మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, జెసిఎస్ మండల కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, సచివాలయ కన్వీనర్లు గృహసారధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



# మార్టూరులో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన వైసీపీ నేతలు

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్టూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో సోమవారం వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మరియు ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ పాల్గొంటారని నేతలు పేర్కొన్నారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.



# వైసీపీ అభ్యర్థి అన్నా గెలుపు కోసం కోడలు అనూష ప్రచారం

పొదిలి, మేజర్ న్యూస్ :మార్కాపురం వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరుతూ కోడలు అన్నా అనూష నాయకులతో కలిసి పోతవరం గ్రామంలో సోమవారం ప్రచారం నిర్వహించారు.



ఇంటింటా తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన మామ వెంకట రాంబాబును, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవి రెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం, మండల మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మి, తాత లక్ష్మి సింధూరి, మోర అరుణ, సుబ్బులు, దేవి రెడ్డి పుష్ప, దోర్నాల మాళవిక, శ్రావణి, ఉడుముల రమణమ్మ, జి పద్మ, వరికూటి శిరీష, వైసీపీ జిల్లా కార్యదర్శిగొల మారి చెన్నారెడ్డి , మాజీ ఎంపీపీ నరసింహారావు, మాజీ జెడ్పీటిసి సాయి రాజేశ్వరరావు, నాయకులు సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ముల్లా జాకీర్, పులి గోర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు గాలి ముట్టి ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

# ఆమంచికి మద్దతు తెలిపిన మహిళా అధ్యక్షురాలు మల్లీశ్వరి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లిలోని ఆమంచి కృష్ణమోహన్ నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి వేటపాలెం మండలం తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ యర్రా శివనాగ మల్లీశ్వరి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున చీరాల నియోజకవర్గం నుంచి మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పోటీ



చేస్తున్న సందర్భంగా గతంలో కృష్ణ మోహన్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకరిస్తాలై ఆకర్షితులై మరలా చీరాలకి శాసనసభ్యులుగా ఎన్నిక కావాలని,చీరాల మరల అభివృద్ధి జరగాలంటే మీరు రావాలని కోరుకుంటూ, తన మద్దతు తెలియజేయడం జరిగినది. తదుపరి ఆమంచి కృష్ణమోహన్ సతీమణి సుజాతను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పీటిసి బండ్ల తిరుమలా దేవి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు బండ్ల బాబు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# 100మంది టిడిపి తీర్థం

## దామచర్ల సమక్షంలో 1వ డివిజన్ వైసిపి శ్రేణులు టిడిపిలోకి చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 1వ డివిజన్ పరిధిలోని త్రోవ గుంటలో ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు జొన్నడ సామేలు, రాయపాటి చంద్ర, బొచ్చు పేతురు, గడ తోటి గోపి, తలతోటి అజయ్, జేమ్స్, గరికి మొక్కలరాములు, అనీల్, కోటపూరి చిరంజీవి, రాయపాటి సామ్యేలులు టిడిపిలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు సుమారు 100 మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండవ రాఘవరావు, కండే శ్రీనివాసులు, యర్రంనేని లక్ష్మీనారాయణ, నావూరి కుమార్, కండే బాబురావు, నగర, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మగుడిలో మాగుంట రాఘవరెడ్డి దంపతులు పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని నెల్లూరు బస్టాండ్‌లోని శ్రీ పోలేరమ్మ గుడిలో మాగుంట రాఘవరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పోలేరమ్మ అమ్మవారిని సతీ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు.





# సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి

**ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల, ఎంపి అభ్యర్థి మాగుంటను గెలిపించండి – ఈతముక్కల, పల్లెపాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించిన దామచర్ల నాగసత్యలత**

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఈతముక్కల, పల్లెపాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లో దామచర్ల నాగ సత్యలత, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మీలు పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనా ర్దన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సారథ్యంలో సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి: వేగేశన





బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్‌ను మీఅమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా నందిరాజు తోట, కొండుబొట్లవారిపాలెం, పిన్నుబోయినవారి పాలెం, తోటవారిపాలెం, వల్లువారి పాలెంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ ప్రచారానికి ప్రజలు, అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ అభిమానుల నుండి పెద్దఎత్తున మద్దతు లభించింది. నందిరాజు తోటలో ప్రచారంలో భాగంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ గౌతు లచ్చన్న పేరిట కళ్యాణ మండపం కట్టిస్తానని హామీ ఇచ్చారు.

సంకీర్ణ ప్రభుత్వంతోనే చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి సాధ్యమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నూటికి నూరు శాతం కృషి చేస్తానన్నారు. ప్రజల మద్దతుతో వచ్చేది ప్రజా ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు మూడు పార్టీల అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత ఉండాలి

**ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సెయింట్ పాల్స్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్, ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ పరిశీలించారు. చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లుపై అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గిద్దలూరులోని సెయింట్ పాల్స్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీతో కలసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని పోలింగ్ కేంద్రాలను విజిట్ చేసి, అక్కడ చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గిద్దలూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా అధికారు లకు అవసరమైన సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశమై ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలను తెల్పడం తోపాటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్, ఎస్పీల వెంట గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి. నాగాజ్యోతి, మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, గిద్దలూరు సిఐ ప్రసాద్, రూరల్ సిఐ సోమయ్య ఉన్నారు.

# ఇద్దరు బైక్ దొంగలు అరెస్టు

**10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**మీడియాతో జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు**






ఒంగోలు, మేజర్‌న్యూస్: బైక్‌లను దొంగలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.5,50,000 విలువైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సోమ వారం ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఒంగోలు పట్టణంలో మోటార్ సైకిళ్ల దొంగతనాలపై జిల్లా ఎస్పీ సమిత్ సునీల్ ఆదేశాలతో జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్, ఒంగోలు డిఎస్పీ ఎం. కిషోర్ బాబు పర్యవేక్షణలో ఒంగోలు రెండువ పట్టణ సిఐ ఎస్. జగదీష్, వారి సిబ్బంది ఎస్ఐ ఏ. రఘుపతి రావు, షేక్ ఖాజావలి, వి. శ్రీనివాసులు, ఎన్. లక్ష్మీ కాంతారావులు ప్రత్యేక తనిఖీలు చేశారు. సోమవారం ఉదయం 10 గంటల వచ్చిన సమాచారంతో ఒంగోలులోని రైల్వే స్టేషన్ వద్ద పై ఇద్దరి ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. కుంభా గోప (28) దైవాల రావూరు గ్రామం, కొరిసపాడు మండలం. పల్నాడు జిల్లా, ఉయ్యాల రవి (40) చిలకలూరి పేట, పల్నాడు జిల్లావాసిగా గుర్తించారు. నిందితుల వద్ద నుండి 10మంది బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.5,50,000 విలువైన సొత్తుగా గుర్తించారు. ఈ కేసును చేధించిన అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్పీ యం. కిషోర్‌బాబు, ఒంగోలు టు టౌన్ సిఐ జగదీష్, వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఆశీర్వదించండి ప్రత్యేక హోదా తీసుకొస్తాం

**పరిచయ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జెడి శీలం**



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని ఆ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడి శీలం స్పష్టం చేశారు. ఉప్పుగుండూరు గ్రామంలోని కాపు కళ్యాణ మండపంలో బాపట్ల పార్లమెంటు పరిధి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎంపీ అభ్యర్థి జెడి శీలం, సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ పరిచయ కార్యక్రమం సోమవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా హయాంలో రాష్ట్రం అధోగతి పాలయింద న్నారు. రాష్ట్రంలో మాఫియాలు, హత్య రాజ కీయాలను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తో పాటు నిరుద్యోగ భృతి అందిస్తామని స్పష్టం చేశారు. నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో సమిష్టిగా పనిచేసి పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

## - కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో స్థానిక వై జంక్షన్‌లో సోమవారం జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయినా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి అలాగే మార్కాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలు వైఎస్ఆర్ కుటుంబంతో ఉన్నాను నేను కేవలం ప్రజల సేవ కోసమే పని చేస్తాను నాకు ఎటువంటి కంపెనీలు కానీ ఇతర వ్యాపారాలు నాకు లేవు జగనన్న ఆదేశాల మేరకు ఎల్లప్పుడూ ఒంగోలు జిల్లా ప్రజల కోసమే పని చేస్తాను ఒక ఎంపీ అభ్యర్థి ఏమేం పనులు చేయాలో అందులో నేను పిహెచ్డి చేశాను కనుక మీ అందరి ఆశీస్సులతో ఈసారి నన్ను రాబోయే ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడిగా గెలిపిస్తే ఖచ్చితంగా ఎల్లప్పుడూ మీ సేవలోనే ఉంటాను అలాగే ప్రతి గ్రామంలో పంచాయతీ సర్పంచుల నీ వద్దనే ఉండి పని చేస్తాను. ఈ జిల్లాలోనే సొంత ఇంటిని నిర్మించుకొని ఇక్కడే ఉంటాను కాబట్టి ప్రతి ఒక్కరు మా ముందు దయవుంచి రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ గుర్తు ఫ్యాన్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటుని వేసి వేయించి అతిథిగంగా మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను.



అలాగే గిద్దలూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నా తమ్ముడు నాగార్జున రెడ్డిని మీ ఆశీస్సులతో గతంలో కన్నా ఇంకా ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తారని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, కంభం, అర్ధవీడు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవం



అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ వద్ద గల అయ్యప్ప స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి సోదరుడు నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, గురుస్వామి తిరుపతిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మానికొండ నాగరాజు, పార్టీలోని వివిధ హెూదాలలో గల నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నేతలు దేవస్థాన కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంపరాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన 'పానెం'

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని వెంపరాల గ్రామంలో వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ అభ్యర్థి పానెం హనిమి రెడ్డి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన హనిమిరెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. స్థానికులతో కలిసి గడపగడపకు పర్యటిస్తూ ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఇంతకు మించిన సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలన్న జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని అందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యే గాను నందిగం సురేష్ ని ఎంపీ గాను గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రజలకు అవగాహన



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని కాజీపురం గ్రామంలో త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు బేస్తవారిపేట పీఎస్ లిమిట్స్‌లో గ్రామాలను సందర్శించి ఓటర్లకు వినూత్న రూపంలో ప్రొజెక్టర్ ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి, ఎన్నికల సమయంలో ఏమి చేయవచ్చు/చేయకూడదు అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని విజ్ఞప్తి చేస్తూ గ్రామాలు, కాలనీలలో ఎన్నికల వేళ గొడవలకు దూరంగా ఉండాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరు సహకరించాలని కోరారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ రామకోటయ్య, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో జిల్లా కలెక్టర్ తనిఖీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారి పేటలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్థానిక జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి మధ్యాహ్న భోజనం, ఆర్వో వాటర్ సిస్టమ్‌ను పరిశీలించారు.

## చెవిరెడ్డి ఆత్మీయ సమావేశానికి భారీగా తరలివెళ్లిన నల్లబండ వాసులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఒంగోలు హైవే రోడ్డులో ఏర్పాటు చేసిన వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి



వైసీపీ నాయకులు కటారు అరుణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నల్లబండ బజార్ వాసులు భారీగా తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు లోనై తాము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అరుణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేరుతున్నామని తెలియజేశారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రకాశం జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు పథకాలు ప్రగతిని సమావేశంలో వివరించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సప్లై చేస్తే బాగుంటుందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ మాట్లాడుతూ పై అధికారులకు తెలియజేసి అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని ఎంపీపీకి తెలియజేశారు. పిహెచ్సి డాక్టర్ మాట్లాడుతూ రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకొని హెల్త్ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పూర్తిస్థాయిలో వేసవి తీవ్రత గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ మేరీ పుష్పావతి, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల ఆత్మీయసమావేశంలో ఎంఎం కొండయ్య



చీరాల,మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య చేనేత సామాజిక వర్గం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. స్థానిక హస్తినాపురంలో చేనేతలు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ చేనేతలంతా ఐక్యంగా ఉంటూ ఉమ్మడి కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, సిద్ది బుచ్చేశ్వరరావు, పృధ్వి లలితమోహన్, గంజి పురుషోత్తం, కౌతారపు జనార్ధన్, ఎంఆర్‌ఎఫ్ రమేష్, సజ్జా రేణుక, సూర్య బాల నందం, గుత్తి వెంకటేశ్వర్లు, ఉప్పుగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### - సూరేపల్లిలో గొట్టిపాటి కమల కిషోర్ ఎన్నికల ప్రచారం

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా సోమవారం తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ గొట్టిపాటి కమల కిషోర్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గొట్టిపాటి రవికుమార్ హయాంలో నియోజకవర్గంలో రోడ్లు, మౌలిక వసతులు,ప్రజలకు సాగు, తాగునీరు ఎలాంటి ఆటంకం లేకుండా చేశారని, వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు అందించారని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం నారా చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఒక్క ఛాన్స్ జగన్‌కు మరొక సారి చోటు ఇవ్వవద్దని అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంఘవిద్రోహ శక్తులపై ఉక్కుపాదం

### సీఐ నరసింహారావు హెచ్చరిక

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలోని రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని కవింపు చర్యలకు పాల్పడితే ఉక్కు పాదంతో అణిచివేస్తామని సిఐ నరసింహారావు హెచ్చరించారు మండలంలోని 21 గ్రామాలలో 11 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని మండలంలో 93 మంది రౌడీ షీటర్లు ఉండాలని ఇప్పటికి వారిని బైండోవర్ చేశామని ఎస్సై పి సురేష్ తెలిపారు గ్రామాల్లోని వ్యక్తులు వాహనాలపై ఇటువంటి పార్టీకి సంబంధించిన జెండాలు స్టిక్కర్లు అంటించడానికి ఈసీ నిబంధనలు తెలియ జేస్తున్నాయని ప్రజలు ఈ విషయాన్ని అవ గాహన చేసుకోవాలని ఆయన తెలిపారు సోమవారం స్థానిక సంతమా గులూరు సర్కిల్ కార్యాలయంలో సి ఐ నరసింహారావు ఎస్సై పి సురేష్ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంత రాయుడు తెలియజేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగాచర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిబంధనలు పాటిస్తూ పటిష్ట ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్ బూత్ లో బయట వ్యక్తులను అనుమతించడం చేయకూడదన్నారు.ఈ సందర్భంగా ఈవీఎంల నిర్వహణపై డిజిటల్ క్లాసులు నిర్వహించారు.అనంతరం ఈవీఎంల నిర్వహణపై శిక్షణను ఇచ్చారు.సమావేశంలో ఐదు మండలాల తహసీల్దార్లు ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైల్వే స్టేషన్ లో చలివేంద్రం ఏర్పాటు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు దాతల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు తటవర్తి సాంబశివ రావు,ఆయన తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ తటవర్తి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం కూలింగ్ వాటర్ బాక్సులు ఏర్పాటు చేశారు. బాక్సులను మాజీ ఎంపీపీలు బొలిశెట్టి ప్రభాకరరావు,దాసరి ముత్తయ్యలు ప్రారంభించారు.ప్రయాణికుల సౌకర్యార్థం వేసవికాలంలో ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు మంచినీటి సదుపాయాన్ని కల్పించడం ఎంతో అభినందనీయ మన్నారు.తట్టవర్తి సాంబశివరావు గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సాంబశివరావులను వారు కొనియాడారు.వారితోపాటు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు గాంధీ, గోనుగుంట్ల మురళి, గుమ్మడి వీరబాబు,వెంకయ్య,కంచర్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## టీడీపీ బలోపేతానికి ఐక్యతగా కృషి



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఐక్యతతో పని చేద్దామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన రావు పిలుపునిచ్చారు. కోటపాటి జనార్ధన్ రావు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సోమవారం సాయంత్రం పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తపన తనకు ఎప్పటి నుంచో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో స్వేచ్ఛా లేకుండా పోయిందని వైసిపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. తాను కందుకూరు టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నానని తనకు సీటు రాలేదన్నారు. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తానన్నారు. తనపై నమ్మకంతో పార్టీ పదవి కేటాయించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోండి





కొమరోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుందని ప్రజలందరూ చైతన్య వంతులై తమ ఓటు హక్కును ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కు వినియో గించుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని తాటిచెర్ల గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల నియమావళి అవగాహన సదస్సులో స్థానిక రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎన్నికల సందర్భంగా చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత,ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నామని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకుని మెరుగైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే బాధ్యత ఓటర్ దేనని తెలియజేశారు. అలాగే ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోలింగ్ బూత్ కొచ్చి ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్న, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న ఓటర్లు ఐదు రోజులు ముందుగా ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి ఇంటి వద్దనే పోలింగ్ వేసుకునేలా చర్యలు ఎన్నికల కమిషన్ తీసుకుందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వేచ్ఛ వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఎస్పీ సుమిత్ సునీల్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు దారి తీసే పరిస్థితులను కలిగించినా, చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకాడేది లేదని, ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం గ్రామస్తులచే ఎన్నికల ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ మల్లి కార్జున నాయుడు, ఎంపీడీవో నరసింహారావు, డిటి సలీం, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బంగారు బాపట్ల కావాలా నాయనా ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయ్యి అంటున్న కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో బాపట్ల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కోన రఘుపతి దూసుకెళ్తున్నారు. మండుటెండల్లో కూడా హుషారుగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందించిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలను వివరిస్తూ, ప్రజలను ఓట్లు అడుగుతున్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే బంగారు బాపట్ల కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి, మళ్లీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్ ను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.పెద్ద ఎత్తున అభిమానులు, మహిళలు మద్దతు పలుకుతుండటంతో పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది. పట్టణంలోని 9 వార్డు నుండి 10,11,12, 14 వ వార్డు వరకు ప్రచారం నిర్వహించారు.

## వైకాపా విజయానికి మహిళలు ప్రధాన పాత్ర పోషించాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వి.విజయ సాయిరెడ్డి గెలుపుకు మహిళలు కీలక పాత్ర పోషించాలని వైసీపీ కందుకూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు కేశవరపు వెంకట శేషమ్మ సోమవారం తెలిపారు. మండలంలోని కరేడు గ్రామం ఎస్సీ కాలనీలో నాయకులు,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి జగనన్న పాలన మరలా వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ దగ్గుమాటి సీతారామిరెడ్డి, రాయుడు, ఎస్సీ మహిళ నాయకురాలు ఆదిశేషమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యుల మద్దతు గొట్టిపాటి, మాగుంటకే






దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డికే మద్దతు అని ఆర్య వైశ్య ప్రముఖులు తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని నమ్మకంతో టిడిపి లో చేరుతున్నట్లు తెలిపారు. దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్, మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు రాఘవ రెడ్డి, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ సమక్షంలో బొగ్గారపు సుబ్బారావు, అచ్యుత్ ప్రకాష్, మరో 15 కుటుంబాలు టిడిపిలో చేరారు. సీనియర్ నాయకులు దేవతి మహానంద కలిశారు. అనంతరం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



మర్రిపూడి, మేజర్‌న్యూస్: మండలంలోని రావెళ్లవారిపాలెం గ్రామ సర్పంచ్ బొట్లగుంట రాంబాబు, వార్డ్ మెంబర్ బొట్లగుంట లక్ష్మీ, వర్డ్ మెంబర్ గొర్రపాటి మాలకొండయ్య, పలేపు శ్రీను, పలేపు తిరుపాలు, బొట్లగుంట రమేష్, బొట్లగుంట సుధాకర్, పులగం బ్రహ్మయ్య, పులగం రాంబ్రహ్మయ్య, పురిమెట్ల మాలకొండయ్య, బత్తుల ఏడుకొండలు, బత్తుల ఏడుకొండలు, బత్తుల నరేశ్, 1,2,3 వార్డులకు చెందిన 50 కుటుంబాలు వైస్సార్సీపీ పరిపాలనలో అభివృద్ధి లేకపోవడంతో దామచర్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కొండపి శాసనసభ్యులు డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అభినందించి వారికి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరానాయణ, నరసారెడ్డి, యర్రంవుతు శ్రీనివాస్, నరసింహరావు, హనుమరెడ్డి, లెక్కల భాస్కర్, లక్ష్మినారాయణ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,89,436లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,89,436 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్లు ద్వారా 65,920 లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా 20,670 శాశ్వత అన్నదాన పథకానికి 94,330 ఇతర విరాళం కింద 8,516 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి కడప జిల్లా పొరు ఓమామిళ్ల మండలం కవలకుంట్ల వాస్తవ్యు ఓలు చిలుకూరి పీరయ్య ఆదినారా ఓయణమ్మ దంపతులు రూ.30 వేలు అందజేసినట్లు ఇఓ నరసింహాబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

## 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాకల గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రధాన అనుచరుడు పాకల గ్రామానికి చెందిన గోళ్ళమూడి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వ ర్యంలో 100 కుటుంబాలు పార్టీలో చేరా రు. కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమె ంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్య దర్శి దామచర్ల సత్యనారాయణ వారికి తెలు గుదేశం పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. కొండేపి శాసన సభ్యు నిగా డోల బాల వీరాంజనేయ స్వా మిని, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారికి సూచించారు.



# బాధ్యతగా పనిచేస్తా ఆదరించండి

- వైసిపి ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించుకుందాం - అన్నా
- సంక్షేమానికి ఓటెయ్యండి మీలో ఒకడినవుతా - కుందూరు







కొమరోలు, మేజర్‌న్యూస్: బాధ్యతగా భయంతో పనిచేసి అభివృద్ధి అంటే ఇలా ఉండాలి అనే విధంగా అభివృద్ధి చేసి నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవ అందిస్తా ఆదరించండి అని ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మండల కేంద్రమైన కొమరోలు ఏర్పాటు చేసిన వైసీపీ ఆత్మీయ సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా స్థానిక నాయకులు జడ్పిటిసి వెంకట నాయుడు, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డిలు మాట్లాడుతూ స్థానికంగా నియోజకవర్గానికి ఉన్న అవసరాలను, ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంటు అభ్యర్థి దృష్టికి తీసుకువస్తూ ఇవన్నీ మనం సాధించుకోవాలంటే తప్పక 2019లో కంటే అధికమైన మెజారిటీని గిద్దలూరు నియోజకవర్గం ఒంగోలు పార్లమెంటు నియో జకవర్గం నుండి నమోదు చేసినప్పుడే సాధ్యమ వుతు ందని తెలియజేశారు. మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి నాగార్జున రెడ్డి మాట్లాడు తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించి, నాలుగు దిశల సంక్షేమ ప్రభుత్వం అంటే వైసిపి ప్రభుత్వం అని చాటిచెప్పిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి అభ్యర్థులకు ఓటు వేసి వేయించి గెలిపించండి మీలో ఒకడిగా ఉంటూ, మీకు సేవలు అందించే దానికి అవకాశం ఇవ్వండి అని ఆయన కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లేని 2019లోనే రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజారిటీ ఇచ్చిన గిద్దలూరు నియోజకవర్గం వైసిపి అడ్డా అని, అటువంటిది ప్రస్తుతం 2019 నుండి 2024 వరకు వైయస్సార్సీపి అందించిన సంక్షేమాన్ని అందుకున్న ప్రతి కుటుంబ సభ్యులు స్టార్ క్యాంపెనర్లుగా పనిచేసే ప్రస్తుత తరుణంలో ఇంకా అత్యధిక మెజార్టీని తెచ్చిపెట్టి నియోజకవర్గ అభివృద్ధి పరమావధిగా, కార్యకర్తలే దేవుళ్ళుగా భావించే వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి వ్యక్తిని మన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా శాశ్వతంగా వదిలిపెట్టకుండా ఉండేలా అధికమైన మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, కావున అందరూ రానున్న 28 రోజులు కష్టపడి, ఇష్టపడి పనిచేసి సమిష్టిగా కృషిచేసి వైఎస్సార్సీపీ విజయానికి బాటలు వేయాలని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఉన్న నన్ను ముఖ్యమంత్రి జగనన్న కడప పార్లమెంటు తర్వాత అత్యధికమైన ఆదరాభిమానాలు చూపించే వైసీపీ అభిమానులు ఒంగోలు పార్లమెంటులో ఉన్నారని, అందుకే నువ్వు వెళ్లి అక్కడ పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడాలని సూచించడంతో, తాను ఇక్కడ పార్లమెంటు అభ్యర్థిగా నిలబడడానికి వస్తే మీరందిస్తున్న అభిమానం ఆత్మీయత చూస్తే తప్పక మీ ఆదరాభిమానాలతో పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి, గతంలో అభ్యర్థులా ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీ మారే వ్యక్తిని కాదని, నాకు వ్యాపకాలు లేవు, వ్యాపారాలు లేవు, వ్యసనాలు అంతకన్నా లేవు కావున పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా, బాధ్యతగా భయంతో సేవ చేస్తానని గుర్తు చేశారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో పదహారేళ్ళ వయసు నుండి సంబంధం ఉన్న వ్యక్తిగా,రాష్ట్ర అభివృద్ధిలో రాజశేఖర్ రెడ్డి పాత్ర అన్న అంశంపై రీసెర్చ్ చేసి డాక్టరేట్ పొందిన నేను, నాకున్న చదువు, చిన్ననాటి నుండే విప్లవ రాజకీయాల అనుభవం, ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో ఉన్న సాన్నిహిత్యంతో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతమైన గిద్దలూరు నియోజకవర్గం ప్రత్యేక దృష్టితో చూసి, భారతదేశ రక్షణకు సైనికులను ఉత్పత్తి చేసే గిద్దలూరు నియోజకవర్గానికి కావలసినవన్నీ సమకూర్చే దానికి అన్ని రకాల అభివృద్ధి చెందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే భారతదేశ రక్షణకు అత్యధికమైన సైనికులను ఇచ్చిన గిద్దలూరు నియోజ కవర్గానికి సెల్యూట్ చేయడం జరిగింది. అనంతరం మండలంలోని నాయకులు ,కార్యకర్తలు పూల మాలలు, శాలువాలు ,జ్ఞాపికలతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభిమానాన్ని చూరగొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ అమూల్య, మండల నాయకులు వెంగయ్య చౌదరి, జనార్దన్ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు, జగనన్న అభిమానులు అన్నా అభిమానులు వేలాదిగా పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు

ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్‌తో పాటు ఇటీవల నియమితులైన ఇద్దరు కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు లోక్‌సభతో పాటు 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. దేశంలోని వివిధ స్థానాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు సైతం షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

**ముఖ్యమైన తేదీలు:**

- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల. పోలింగ్ తేదీ మే 13.
- జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.
- తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల. పోలింగ్ తేదీ మే 13.
- మొత్తం 7 దశల్లో సార్వత్రిక ఎన్నికలు. ఏపీ.

మొత్తం 543 లోక్ సభ స్థానాలకు ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమై, జూన్ 1వ తేదీన ముగుస్తాయి. కౌంటింగ్, ఫలితాల ప్రకటన జూన్ 4వ తేదీన ఉంటుంది.

**దశల వారీగా లోక్ సభ ఎన్నికల వివరాలు..**

**తొలి విడతలో..**(స్థానాలు : 102)
- ఎన్నికల నోటిఫికేషన్: 28 మార్చి 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 2 ఏప్రిల్
- నామినేషన్ల ఉపసంహరణ గడువు: 30 మార్చి
- పోలింగ్ తేదీ: ఏప్రిల్ 19, 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు రెండో విడత ..** (స్థానాలు : 89)
- ఎన్నికల నోటిఫికేషన్: 28 మార్చి 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 4 ఏప్రిల్ 2024
- నామినేషన్ల పరిశీలన: 5 ఏప్రిల్ 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణ గడువు: 8 ఏప్రిల్ 2024
- పోలింగ్ తేదీ: 26 ఏప్రిల్ 2024
- ఓట్ల లెక్కింపు: జూన్ 4, 2024

**లోక్‌సభ ఎన్నికలు మూడో విడత** (స్థానాలు : 94)
- ఎన్నికల నోటిఫికేషన్: 12 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 19 ఏప్రిల్ 2024
- నామినేషన్ల పరిశీలన: 20 ఏప్రిల్ 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణ గడువు: 22 ఏప్రిల్
- పోలింగ్ తేదీ: 7 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024




**లోక్ సభ ఎన్నికలు నాలుగో విడత** (స్థానాలు : 96)
- ఎన్నికల నోటిఫికేషన్: 18 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 25 ఏప్రిల్ 2024
- నామినేషన్ల పరిశీలన: 26 ఏప్రిల్ 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 29 ఏప్రిల్
- పోలింగ్ తేదీ: 13 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు ఐదో విడత** (స్థానాలు : 49)
- ఎన్నికల నోటిఫికేషన్: 26 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 3 మే 2024
- నామినేషన్ల పరిశీలన: 4 మే 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 6 మే 2024
- పోలింగ్ తేదీ: 20 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు ఆరో విడత** (స్థానాలు : 57)
- ఎన్నికల నోటిఫికేషన్: 29 ఏప్రిల్ 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 6 మే 2024
- నామినేషన్ల పరిశీలన: 7 మే 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 9 మే 2024
- పోలింగ్ తేదీ: 25 మే 2024
- ఓట్ల లెక్కింపు: 4 జూన్ 2024

**లోక్‌సభ ఎన్నికలు ఏడో విడత** (స్థానాలు : 57)
- ఎన్నికల నోటిఫికేషన్: 7 మే 2024
- నామినేషన్లకు చివరి తేదీ: 14 మే 2024
- నామినేషన్ల పరిశీలన: 15 మే 2024
- అభ్యర్థిత్వం ఉపసంహరణకు గడువు: 17 మే 2024
- పోలింగ్ తేదీ: 1 జూన్ 2024